THE ANDHRA PATRIKA-MADRAS.

త్వరపడుడు! త్వరపడుడు!
టామ్‌సాయర్ (మార్క్‌ట్వేన్) వెల 2-0-0
కాంచనద్వీపం (స్టీవెన్సన్) వెల 1-8-0
అనువాదం సిండూరి రామమోహనరావు
ఆంధ్ర గ్రంథమాల, పోస్టు బాక్సు 212, మద్రాసు-1.

# ఆంధ్రపత్రిక

3/8212

అమ్మకమునకు సిద్ధముగా ఉన్నవి
అలెగ్జాండర్ డ్యూమా రచించిన
కౌంట్ ఆఫ్ మాంట్ క్రిస్టో
(మొదటి, రెండవ భాగములు)
అనువాదం: మూరంపూడి సీతారాం.
ఒక్కొక్క భాగము వెల 3-8-0
ఆంధ్ర గ్రంథమాల, పోస్టు బాక్సు 212, మద్రాసు-1.

Regd. No M, 1118 సంపుటం 39. సంచిక 48 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO. సోమవారం 19-5-1952 వెల 1 అణా. హాలీ 0-1-2.

# "హైదరాబాద్ విభజనకు కాంగ్రెస్ ఇప్పటికీ కట్టుబడే వుంది"

## ముతక మధ్యరకం బట్టల ఎగుమతి

### అడిగినవారికడిగినట్లు లైసెన్సులు ఇవ్వడానికి ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, మే 17 ముతకవస్త్రాలు ఎగుమతికిన్నీ, మధ్యరకం వస్త్రాల ఎగుమతికిన్నీ ఉచితంగా లైసెన్సులను ఇకనుంచీ జారీచేయడం జరుగుతుందని భారతప్రభుత్వం నేడు ప్రకటించింది.

అయితే ఈలైసెన్సులు ఆగస్టు 31 దాకానే చెల్లుబాటు అవుతాయి అందువల్ల ఆతేదీ అవతల వాయిదా వ్యాపారాలకు ఒప్పందాలు పడటం తగదని ప్రభుత్వం ఈ ప్రకటనలో వర్తకులను హెచ్చరించింది.

పరినుంచి జూన్ వరకు 100 మిలియన్ గజాల గుడ్డను ఎగుమతిచేయవచ్చునని ప్రభుత్వం ఒక కోటాను ఆగస్టువరకు నిర్ణయించింది ఇదికాక ఈ రకం గుడ్డ నిరుడు ఎగుమతికిగాను నిర్ణయించిన కోటాలో ఇంకా 75 మిలియన్ల గజాలు మిగిలివుంది అయితే, జనవరినుంచి ఏప్రిల్‌దాకా జరిగిన వర్తకాన్ని పరిశీలిస్తే, అది అంత ఉత్సాహకరంగా వున్నట్లు కన్పించదు ఈ కొలవ్యవధిలో 45 మిలియన్ల గజాల గుడ్డనూ మాత్రమే ఎగుమతి అయింది

ఈ ఎగుమతి ఈవిధంగా అగ్గడానికి ప్రపంచం అంతటా వస్త్రాలబజారులు మందంగా వుండటం ఒక కారణంగా భావించబడుతున్నది. రెండో కారణం ఎగుమతి నిర్బంధనలు అదీకాక ఈ నిర్బంధాలు ప్రపంచంలో వస్త్రాలకి గిరాకీ ఎక్కువగా వున్నప్పుడు విధించబడినాయి అప్పుడు దేశం అవసరాలకోసం తగినంత స్టాకువుండేటట్లు చూచుకోవలసిన అవసరం కిల్గింది

ఇప్పుడు ఈ దేశావసరాలకు తగినంతగుడ్డ నిల్వవుండనేవుంది పైగా ఈరకం వస్త్రం ఉత్పత్తి గూడా జోరుగా సాగుతున్నది జరిగిన రెండు నెలల్లోను రాష్ట్రప్రభుత్వాల గుబాన్లు వర్తకులు ఆయా రాష్ట్రాలకు కేటా

(2-వ పేజీ చూడుడు)

## జర్మనీ సమస్యా పరిష్కారం

### బ్రిటిష్ విదేశాంగమంత్రి ప్రకటన

అబెర్డన్, మే 17 జర్మనీ అంతటా ఎన్నికలు జరిపి అఖిల జర్మనీ ప్రభుత్వం ఏర్పాటు చేయాలన్నదే తమ ఆశయం అని బ్రిటిష్‌విదేశాంగ మంత్రి ఆంథొని ఈడెన్ ఈవేళ యిక్కడ స్పష్టం చేశాడు "అయితే, ఈ ఎన్నికలు నిష్పక్షపాతంగా నిర్బంధ రహితంగా జరిగేటట్టు చూడటం అవసరం అంతేగాదు, ఈ ఎన్నికల అనంతరం ఏర్పడే ప్రభుత్వం ఏవరి ప్రాబల్యానికి గాని లోబడకుండా స్వతంత్రంగా వ్యవహరించ గలిగేదిగా వుండాలి

యుద్ధాన్ని వారించడమే మా లక్ష్యం ఎదిరి పక్షంతో సమాధానం కుదరాలంటే పాశ్చాత్య రాజ్యాలు ముందుగా తమ బలాన్ని వృద్ధి చేసుకోవటం అవసరం"

## పాక్ మంత్రుల మధ్య విభేదాలు?

### రాజ్యాంగ పరిషత్తు ప్రాథమిక సూత్రాల సంఘంనుంచి జఫ్రుల్లాఖాన్ రాజీనామా

కరాచీ, మే 17 • పాకిస్థాన్ విదేశాంగమంత్రి సర్ మహమ్మద్ జఫ్రుల్లా ఖాన్ నేడు పాకిస్థాను రాజ్యాంగపరిషత్ ప్రాథమిక సూత్రాల ఉపసంఘం సభ్యత్వానికి రాజీనామా యిచ్చారు. తన రాజీనామాకి జఫ్రుల్లాఖాన్ కారణాలు తెలుపలేదు కాని న్యాయశాఖ స్వాతంత్ర్య విషయమున అభిప్రాయ భేదాలు ఉదయించడంవల్ల ఆయన రాజీనామా యిచ్చారని ఈవినింగ్ పైమ్స్ ప్రకటించింది ఈ రాజీనామాను భద్రతాచట్టానికి ప్రతికూలంగా యిటీవల ప్రారంభమైన ఆందోళనతో ముడి పెట్టబడుతున్నారు పాకిస్థాన్ ఎసెంబ్లీ ఇటీవల చేసిన ఈ చట్టం మూలమున బ్రిటన్‌లోని భద్రతా చట్టాల ననుసరించి బ్రిటిష్ ప్రభుత్వానికి లభించిన అధికారాలే పాకిస్థాన్ ప్రభుత్వానికి లభిస్తున్నవి.

## కరాచీలో జఫ్రుల్లాఖాన్ ప్రతికూల ప్రదర్శనలు

### 100 మందికి గాయాలు - 50 మంది అరెస్టు

కరాచీ, మే 17: ముస్లిములలో ఒక కక్షువారు నేటిరాత్రి యిక్కడ సభ చేస్తుండగా మరోకక్షకు చెందిన 500 మంది సభలో జొరబడి ప్రతికూలనినాదాలు చేశారు ఉభయపక్షాలవారికి సంఘర్షణ జరిగింది 100 మంది గాయపడ్డారు పోలీసులు జోక్యం కలిగించుకొని 50 మందిని అరెస్టు చేశారు కాయడియన్లు అనే మురావారు సభ చేశారు పాకిస్థాను విదేశాంగమంత్రి సర్ మహమ్మద్ జఫ్రుల్లా ఈమురాకు చెందినవారే సభ జరుగుతూ వుండగా ప్రతికక్షులువచ్చి జఫ్రుల్లా ఖాన్ మురాదాబాదు, కాయడియన్లు మురాదాబాదు అను కేకలువేశారు పోలీసులు లాఠీచార్జి చేశారు జనసమూహం రాళ్లను, పోడాబుడ్డలను విసిరారు పరిస్థితులు అదుపులోనికి రావడానికి గంటన్నర పట్టింది

## బ్లాకౌటు వద్దికలు

కరాచీ, మే 18 సింధునందలి హైదరాబాదు అనే పట్టణంలో మే 22 తేదీరాత్రి అరగంటసేపు బ్లాకౌటువద్దికలు (దీపాలు ఆర్పివేయడం) జరుగుతవని అధికారప్రకటన తెలుపడింది భారతదేశం తన సేనలను పాకిస్థాను సరిహద్దున కేంద్రీకరించిందని 1951 నుంచి పాకిస్థాన్ ఆరోపణ చేసింది. ఈ ఆరోపణ జరిగిననాటి నుండి పాకిస్థాను అంతట బ్లాకౌటు వద్దికలు జరుగుతున్నవి

## విజయవాడలో 110 డిగ్రీల ఉష్ణోగ్రత

విజయవాడ, మే 17 ఈ రోజు ఇక్కడ ఉష్ణోగ్రత 110 డిగ్రీలు ఉంది. (స్వ వి)

## "ప్రత్యేకపక్షంగా పరిగణించడానికి తగిన సంఖ్యాబలం మీకు లేదు"

### కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థనను నిరాకరిస్తూ స్పీకర్ మౌలంకర్ వివరణ

న్యూఢిల్లీ, మే 17 31 మంది సభ్యులతో కూడిన కమ్యూనిస్టు పార్టీని ఒక ప్రత్యేక పరిగణిస్తారని ప్రజాప్రతినిధి సభ అధ్యక్షులు శ్రీ జి వి మౌలంకర్ నేడు శ్రీ ఏ కె గోపాలన్‌గారికి వ్రాయవలసివచ్చింది కనీసం 50 మంది సభ్యులుంటేనే గాని అధికార ప్రతిపక్షంగా గుర్తించ వీలులేదనీ, 30 మందితో కూడిన సభ్యులను ఒక వర్గంగా మాత్రమే గుర్తింప వీలవుతుందనీ శ్రీ మౌలంకర్ స్పష్టం చేశారు కమ్యూనిస్టు వర్గానికి సభలో ఒక ప్రదేశమున స్థానాలు ప్రత్యేకస్థానాలు తెలుస్తున్నది

పార్లమెంటులో కాంగ్రెస్ వారి తరువాత కమ్యూనిస్టు వారియే పెద్ద పార్టీ అవడం వల్ల కమ్యూనిస్టు పార్టీని అధికారప్రతిపక్షంగా గుర్తించాలని కోరుతూ శ్రీ గోపాలన్ స్పీకరకు ఉత్తరం వ్రాసి వుండిరని వారకుటుంబ జ్ఞాపకం చేయదునను.

### కాంగ్రెసేతర పక్షాల సమావేశం

న్యూఢిల్లీ, మే 17 రమణార్థ మెంటరీ కార్యక్రమాన్ని సమన్వయం చేసే అవకాశాన్ని చర్చించడానికిగాను పార్లమెంటు నందలి కాంగ్రెసేతర సభ్యుల సభ రేపు యిక్కడ జరుగుతుంది సోషలిస్టు వారి నాయకులు శ్రీ సారంధరదాస్, శ్రీ ఎస్ పి పి పార్టీ నాయకులు శ్రీమతి సుచేత కృపాలానీగారలు కలిసి ఈ సభను సమావేశపరుస్తున్నారు ఈ సభకు రాజకీయ పక్షాల నాయకులు 20 పంచాయితీ సభ్యులు స్వతంత్రులు హాజరుకలియవారు.

## జాతీయ చైనా - బర్మా సేనల సంఘర్షణ

రంగూన్, మే 15 లాషియోకు ఆగ్నేయంగా వున్న నాపాటాంగ్ వద్ద బర్మాప్రభుత్వ సైన్యాలకు చైనా జాతీయవాదులకు సంఘర్షణ జరిగి, జరిగి, అనేకమంది జాతీయవాదులు నిహతులైనారు బర్మా ప్రభుత్వ సైన్యాలు జాతీయ వాదులను అరెస్టు చేసిన కారణంగా ఈ సంఘర్షణ ప్రజ్వరిల్లింది

## జులైనాటికి దక్షిణాది న మరొక కొత్తరైలుమార్గం

### ఆగస్టులోమరిరెండు మార్గాల నిర్మాణారంభం

కోయంబత్తూర్, మే 17 • జులైనెలమధ్యనాటికి దక్షిణాదిన మరొక కొత్త రైలుమార్గం పూర్తిఅవుతుంది ఇదు గూర్, కోయంబత్తూర్‌ల మధ్య 9 మైళ్ల పొడుగున ఈ మార్గం గూడాలు తయారయిపోయింది ఏప్రిల్ నెలవారంలో నరవాణా ప్రారంభం కావాలని ఉద్దేశించబడ్డది కాని, తక్కువ సామర్థ్యం గలిగిన పట్టాలు కొనవలసి వచ్చినందువల్ల ఇది కొంచం ఆలస్యమయింది

మదురై జోడియాయపురాలకు గల మార్గం గుండా, పొగనూరు-నీలంబూర్ రైలుమార్గం ఒకటే (మలబార్) యుద్ధకాలంలో తీసివేయబడ్డవి వాటిని తిరిగి వేయటానికి కావలసిన సర్వే పూర్తిఅయింది ఆగస్టులో నిర్మాణం మొదలవుతుంది

పశ్చిమతీరంలో ఎర్నాకులం-కాయిలోన్ బ్రాడ్‌గేజ్ మార్గాన్ని వేసే విషయమై సర్వే పూర్తయింది దానికి రైల్వేబోర్డు పరిశీలిస్తున్నది

దక్షిణాదిన కాగైకుడినుంచి అరంతాంగివరకూ 17 మైళ్లు పొడుగున ప్రత్యేక రైలుమార్గాన్ని మద్రాసు గవర్నరు పరిశీలించి వివరిస్తారం లో రవాణాకోసం తెరిపించారు.

## ప్రదేశ్ కమిటీ అధ్యక్షుడు రామానందతీర్థ ప్రకటన

### తెలంగాణాను మద్రాసులోకలపడానికి సంస్థాన నాయకుని విముఖత

న్యూఢిల్లీ, మే 17 'పర్యవసానంగా భాషాప్రయుక్త పద్ధతిని హైదరాబాదు విభజనకు సంస్థాన కాంగ్రెసు ఖరారుగా సమ్మతించింది కాని, అనవసరమైన ఆత్రం మాత్రం మేము పడడంలేదు' అని హైదరాబాదు ప్రదేశ కాంగ్రెసు అధ్యక్షుడూ, పార్లమెంటు సభ్యుడూ అయిన స్వామి రామానందతీర్థగారు ఇవాళ ఇక్కడ ఉద్ఘాటించారు

ఈ సమస్య ఒక్క హైదరాబాదుకు మాత్రమే సంబంధించిందికానీ, భాషారాష్ట్రాలకోసం సర్వత్రా ప్రచలితమై యున్న సర్వసాధారణాంశపు ఇది బద్దులయిందనీ, కాబట్టిదానితో పాటుగానే పరిష్కరింప దగిందనీ స్వామీజీ అన్నారు

హైదరాబాదునుంచి వచ్చిన పార్లమెంటు కాంగ్రెస్ సభ్యులు తలపెట్టిన నెలకొల్పిన సమాచార, పరిశీలక కేంద్రం ప్రారంభసందర్భంలో రామానంద తీర్థగారు పత్రికా ప్రతినిధులతో యిష్టాగోష్ఠి సంభాషణజరిపారు పార్లమెంటులో చర్చకురానున్న సంగతులను గురించి మాట్లాడుతూ కొంతపరిశీలించి పెట్టుకోవడానికిన్ని, ప్రజాసామాన్యానికిన్ని, యితర రాష్ట్రాలనుంచి వచ్చిన సభ్యులకున్ను హైదరాబాదును గురించిన సంగతిసందర్భాలను విడమర్చి తెలుపడానికిన్ని యీ కేంద్రం ఉద్దేశింపబడింది

"తల పెట్టుకొన్న ఆంధ్రరాష్ట్రంలో హైదరాబాదులోని 8 తెలుగు జిల్లాలూ విలీనంచేసేవిషయం ఇప్పట్లో తలయెత్తేసంగతి కాదు తక్కిన జిల్లాల భవిష్యత్తు సంగతి తేలిపోయేవరకూ హైదరాబాదు అట్టివిలీనానికి సుతరామూ సమ్మతించదు" అని, మరొక ప్రశ్నకు సమాధానంగా అయిన అన్నారు.

నిజాము ఉద్వాసన చేయాలని హైదరాబాదులోని కొన్ని రాజకీయ పక్షాలు గావిస్తున్న వాదాన్ని అర్థంలేనివాదనగా ఆయన జమకట్టారు "నిజాము చెనుకటి నిజాముకానే కాదు ఇప్పటి నిజాము అన్యత్రుంచే నియమింపబడిన రాజప్రముఖ్ మాత్రమే" అని ఆయన చెప్పారు

భూమిసమస్యా పరిష్కారానికి రెండుమార్గాలు పెట్టుకొని వున్నామనీ అందులో ఒకటి ప్రభుత్వస్థాయిలో శాసనం చేయడం అసెంబ్లీ జాబితా సమావేశంలో ఈ శాసన విషయం ప్రవేశపెట్ట దలిచామనీ, భూమిదానానికి నైతికంగా అభ్యర్థన చేయడం ఇంకొక మార్గమనీ స్వామీజీ తెలియజేశారు

## తూర్పు నేపాళంలో కల్లోలం

### కిసాన్ సంఘమువారి దురాగతములు

కాలింపొంగ్, మే 17: తూర్పు నేపాళమునందలి కొన్ని స్థలాలలో న్యాయ విరుద్ధమైన చర్యలు బాహాటంగా జరుగుతున్నట్లు వార్తలు వచ్చినవి. నేపాలు తూర్పుకొనను, వున్న జాపా జిల్లాలో కమ్యూనిస్టుల చెప్పచేతలలోవున్న కిసాని సంఘము దురాగతాలు చేస్తున్నట్లు తెలుస్తున్నది ఈ సంఘ సభ్యులు 50 మంది జాపా జిల్లా లెయియుపై అర్ధరాత్రి సమయమున దాడిచేశారు ద్వారాలు పగలగొట్టి లోపలికి వెళ్లి ఖైదీలందరిని విడుదల చేశారు జల్లాఖజానాను కూడా దోచవడానికి ప్రయత్నించారు కాని సైనికులు వచ్చి వీరి దుర్నయాలను అమ్ముచేశారు గుండగీంద్రకు సైనికులకు జరిగిన పోరాటంలో 200 మంగి గుండగీంద్రు పట్టుబడ్డారు వీరిని విరాట్‌నగర్ సంపాయ లిప్పించుకొని పారిపోయిన గుండగీంద్రు గ్రామసీమలను దోచారని వార్తలు తెలుపుతున్నవి భద్రిలకోసం భద్రి భూమానందలి వైన్యాన్ని బలపరిచారు అక్కడ కరళ్ళు గూడా అనులు చేశారు.

## ఎండ వేడిమికి 10 మంది బలి

నాగపూరు మే 17 ఈ గ్రీష్మ ఋతువు దాలామంది మానవ ప్రాణాలను బలిగొన్నది ఈ వారమున నాగపూరులో వడదెబ్బవల్ల 10 మంది మరణించినట్లు కట్టకడ పటివార్తలు తెలుపుతున్నవి స్థానిక ఆంగ్లదైనిక పత్రిక మేనేజరు శ్రీ భరద్వాజ్‌గారి 9 ఏండ్ల కుమారుడు ఈ ఎండవేడిమికి బలియయిన వారిలో మొదటివాడు కొన్నాళ్ల నుండి యిక్కడ ఎండవేడిమి 111 డిగ్రీలనుండి 113 డిగ్రీలవరకు వుండువున్నది

## కొజేదీవిలో శాంతిరక్షణకు అదనంగా మరొక సైనికదళం

### యుద్ధవిరమణ సంప్రతింపుల మందగతి

టోకియో, మే 17 • కోజేదీవిలోని, యుద్ధ ఖైదీల శిబిరాలలో శాంతిని సంరక్షించే నిమిత్తం మరి ఒక అమెరికన్ రెజిమెంటు ఆ దీవికి కొత్తగా పంపబడినట్లు, కొరియాలోని ఐక్యరాజ్య సర్వసేనాని జనరల్ మార్క్ క్లార్క్ యీ వేళ యిక్కడ వెల్లడిచేశారు

కోజేదీవిలో 76 వ శిబిరంలో వుంటున్న కమ్యూనిస్టు యుద్ధ ఖైదీలు మొన్న మే 6 వ తేదీన బ్రిగేడియర్ జనరల్ ఫ్రాన్సిస్ డాక్ అనే అమెరికన్ సేనానిని చేజిక్కించుకొని తమ శిబిరంలో 8 రోజులపాటు నిర్బంధించి వుంచారు కొంపుకమాండెంటు బ్రిగేడియర్ జనరల్ చార్లెస్ కాల్సన్, యుద్ధ ఖైదీలతో బేరమాడి, వారు కోరిన కోరికలన్నీ చెల్లిస్తానని వాగ్దానం చేసిన తర్వాత డాక్‌ను వారు చివరి కెలాగైతేం నాలుగో రోజున విడిచిపెట్టారు, అనంతరం, యుద్ధ ఖైదీలకు ఇలా లొంగిపోయినందుకు కాల్సన్‌ను డాక్‌నుకూడా ఐక్యరాజ్య సర్వసేనాని వారి పదవుల నుంచి భర్తరఫు చేశారు కారిఫ్ కమాండెంటు పదవికి కాల్సన్ స్థానానికి ఇప్పుడు బ్రిగేడియర్ జనరల్ హేడెన్ అనే ఆయన నియమించబడ్డాడు ఈ హేడెన్ చాలా అనుభవజ్ఞుడనీ, సైనికధర్మ నిర్వహణలో కఠినతీరి రాటుతేలినవాడనీ ప్రతీతి

కోజేదీవిలో సంఘర్షణలు జరగడిది ఇది రెండవసారి, ఇంతకుముందు అనగా ఈ సంవత్సరారంభంలో యుద్ధ ఖయిదీలకూ, వారిని కాపాడుకొస్తున్న ఐక్యరాజ్య సైనికులకు మధ్య సంఘర్షణ ప్రజ్వలించి అనేకమంది యుద్ధ ఖయిదీలు నిహతులవటం జరిగింది

అష్టమసేనాని జనరల్ జేమ్స్‌వాన్ ఫ్లీట్ కోరికపై ఈ అదనపు రెజిమెంటు కోజేకు పంపబడిందని జనరల్ క్లార్క్ ప్రకటించారు రెజిమెంటు అంటే 15000, లేక 2000 మంది సైనికులతో కూడిన దళం

కోజేదీవిలో ఇటీవల జరిగిన ఈ సైనికప్పబడిన ఉదంతం వాషింగ్టన్‌లో చాలా మందికి చిరాకు కలిగించిందనీ, జనరల్ మార్క్ క్లార్క్ వద్దనుంచి సమగ్రమైన నివేదిక అందేవరకు తానీ విషయమై వ్యాఖ్యానం ఏమీ చేయనిచుకోలేదనీ, అమెరికా రక్షణశాఖా కార్యదర్శి రాబర్ట్ లోవెట్ క్రిందటరాత్రి పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రకటించాడు

పాన్‌మున్‌జాన్‌లో ఈవేళ ఉభయపక్షాల ప్రతినిధులు 50 నిముషాల సేపు సర్వసభ్య సమావేశం జరిపారు. కాని వ్యవహారం ఏమీ ముందుకు సాగలేదు ఉభయపక్షాల ప్రతినిధులు తిరిగి రేపు సమావేశం అవుతారు.

### యుద్ధం

యుద్ధవిరమణ రాయబారాలు జరుగుతున్న ప్రదేశానికి పశ్చిమోత్తరంగా ఐక్యరాజ్య గస్తీదళాలకు కమ్యూనిస్టులకు నిన్న తెల్లవారుజామున తీవ్రంగా యుద్ధం జరిగింది.

మధ్యరంగంలో నాలుగు రోజుల నుంచీ వరసగ ప్రతిఉదయం ఐక్యరాజ్య పదాతిదళాలు కమ్యూనిస్టుసైనిక శ్రేణిని ఛేదించడానికి ప్రయత్నం చేస్తున్నయి

## నేపాలు సైనిక పునర్నిర్మాణము

### పారంపర్యంగా సేనాపతులుగా వున్నవారికి స్వస్తి

ఖాట్మండూ, మే 17 నేపాలు సైన్యమును పునర్నిర్మించే ఒక పథకాన్ని నేడు ప్రభుత్వంవారు ప్రకటించారు ఈ పథకాన్ని అనుసరించి వంశపారంపర్యంగా సేనాపతులుగా ఉన్నవారిని, తక్కువహోదా అధికారులయి నప్పటికీ రాణాకుటుంబాలలో జనించిన కారణమున ఉన్నతోద్యోగాల్లో ఉన్నవారిని వెంటనే తొలగించి వేస్తారు వయసుమీరిన అధికారులను, సామాన్యసైనికులనుకూడా తీసివేస్తారు ఇప్పుడు లెఫ్టినెంట్ జనరలు మేజర్ జనరల్స్ వున్నసేనాపతులు 30 మంది వున్నారు ఇప్పుడు ప్రభుత్వం ప్రకటించిన పథకాన్ని అనుసరించి నలుగురు సేనాపతులు మాత్రమే వుంటారు వీరికి తోడు యింకా అనుభవం గల బ్రిగేడియర్ జనరల్సు వుంటారు 20 సంవత్సరాలు సర్వీసు చేసినవారికి పింఛనులు యిస్తారు ఇప్పుడు 25 ఏండ్లు సర్వీసు చేస్తేసేగాని పింఛను యివ్వడానికి వీలులేదు అందరు ఆఫీసర్లు 20 ఏండ్ల సర్వీసు అనంతరంగాక 15 ఏండ్ల సర్వీసు అనంతరం ఉద్యోగము నుండి విరమించుకోవాలి అందరికీ పింఛనులను 1/5 నుండి 1/8 కు పెంచుతున్నారు జన్మకారణంగా ఉన్నతోద్యోగాల్లో వున్నవారు 10 ఏండ్లకు లోబడిన సర్వీసు కలవారైతే కాపేస్లు అవుతారు

కొత్త నిబంధనల ననుసరించి 10 ఏండ్లు ఉద్యోగం చేస్తేసేగాని సేనను వదలిపెట్టడానికి వీలులేదు ఇప్పుడు మూడు ఏండ్లు సర్వీసు చేసినతరువాత సేనను వదలిపెట్టవచ్చు.

## ట్యునీషియా సమస్యా పరిష్కారానికి ఫ్రాన్సుకొత్త ప్రతిపాదనలు

### ట్యునిస్‌బేతో ఫ్రెంచిమంత్రి సంప్రతింపులు

ట్యునీస్, మే 17 ఫ్రెంచి ప్రభుత్వ పెన్షన్లశాఖ మంత్రి ఎమాన్యుయెల్ మెంపుల్ ఈవేళ ట్యునీస్ బేతో అరగంటసేపు సంప్రతింపులు జరిపాడు ట్యునీషియా వివాదను పరిష్కరించడానికి ఆయన కొత్త రాజీ ప్రతిపాదనలు ఏవైనాచేస్తే బాగుండునన్న అభిప్రాయాన్ని కొందరు మితవాదులు వెలిబుచ్చారు

ఎమాన్యుయెల్ మెంపుల్ ఫ్రెంచి అధికారులతోను ట్యునీషియా నాయకులతోను త్వరలోనే సమావేశంజరపబోతున్నాడు

ఇవాళ బేకు తనకు మధ్యజరిగిన సంభాషణ చాలా సామరస్య పూరితమైన ధోరణిలో నడిచిందనీ, ఫ్రెంచి రిపబ్లిక్ అధ్యక్షునికి బేమీద ఎంతో గౌరవమూ అనురాగమూ వున్నాయని తాను చెప్పగా, దానికి బే "ఫ్రెంచి రిపబ్లిక్ అధ్యక్షుడు తనకు ఎంతో విశ్వాసపాత్రుడని" సమాధానం ఇచ్చినట్లు మెంపుల్ విలేకరులకు చెప్పారు

మెంపుల్ ఈ వేళ ప్రధాన మంత్రి బఖూచేతోకూడా మంతనాలు జరిపారు ఈ సమావేశంకూడా సౌమనస్య పూరితమైన వాతావరణంలోనే జరిగిందని మెంపుల్ అన్నాడు

ట్యునీషియాలో ఇటీవల ఒరిగిన అల్లరులు ఫలితంగా పరిస్థితి యింకా ఉద్రిక్తంగానే వుంది

ఇవాళ బెర్న్‌పురపాలకసంఘం అధ్యక్షుడైన ఎడ్మండ్ గ్రెమార్టీ ఇంటిమీద యెవరో బాంబు విసిరారు; కాని అదృష్టవశాత్తు దానివల్ల ఎవరికీ ఎలాంటి అపాయంగాని సంభవించలేదు; కట్టడంకూడా చెక్కు చెదరలేదు. విధ్వంసకారుల భయం మూలంగా ఇవాళ ట్యునిస్‌లోని సినిమాహాలులన్నీ మూసివేయబడినై

ఫ్రెంచి అధికారులు ట్యునీషియాకు సత్వరమే స్వయం పరిపాలనాధికారం ప్రతిపాదించక పోయినట్లయితే, దేశం అంతటా అల్లరులు తిరిగి ప్రజ్వలించటం తథ్యంఅని విషయజ్ఞులు చెబుతున్నారు

సంస్కరణల సంఘానికి ట్యునీషియా తరఫున ప్రతినిధులెవ్వరూ యింకా నామినేట్ చేయబడలేదు ఈ సంస్కరణల సంఘం మే 20 వ తేదీన పని ప్రారంభించవలసివుంది ఈ సంఘానికి త్వరలో సభ్యులను నామినేట్ చేయవలసిందిగా ఎమాన్యుయెల్ మెంపెల్ ట్యునీషియా నాయకులూ తెలిపారు

పారిస్‌లో ఇవాళ కమ్యూనిస్టేతర ట్రేడ్ యూనియన్ ఫెడరేషన్ తాలూకు నేషనల్ కమిటీ "ట్యునీషియాకు స్వయం పరిపాలనాధికారం ఇవ్వవలసిందిగా ఫ్రంటు ప్రభుత్వానికి హెచ్చరిక చేస్తూ" ఒక తీర్మానం చేసింది

క్రిందటిసారి భద్రతామండలి సమావేశంలో ట్యునీషియా వివాదను చర్చించడానికి నిరాకరించి నటువంటి సభ్యులు తమ వైఖరిని పునస్సమీక్షించుకోవటం అవసరం అని నార్వే ప్రతినిధి ఆర్నే సుండే గతరాత్రి హెచ్చరిక చేశాడు.

## ప్రపంచం అంతట్లోనూ నిజమైన తటస్థుడు నెహ్రూ ఒక్కడే

### —బెర్ట్రాండ్ రస్సెల్

లండన్, మే 17: "ఈ నాడు ప్రపంచంలో ఉన్న శక్తివంతులలో నిజంగా తటస్థుడైన వ్యక్తి భారత ప్రధాని పండిత జవహర్ లాల్ నెహ్రూ ఒక్కడే"అని బ్రిటిష్ డెయిలీ మిర్రర్ పత్రికలో ఒక ప్రకటన చేస్తూ ఉద్ఘాటించారు

### జపాన్‌లో అభిమానం

జపాన్‌లో ప్రజల అభిప్రాయాలను లెక్కతీయగా అత్యంత ప్రజాభిమానాన్ని సంపాదించిన వ్యక్తుల్లో పండిత నెహ్రూ మూడవ స్థానాన్ని ఆక్రమిస్తున్నట్లు తెలుస్తున్నది మొదటిస్థానం ప్రెసిడెంట్ ట్రూమాన్‌కీ, రెండవ స్థానం ప్రధాని యోషీదాకూ వచ్చినట్లు యోమియూరీ షింబన్ పత్రిక ప్రకటిస్తున్నది

శుద్ధకారులలో చంగ్ కైషేక్ అంటే ఇంకా అభిమానం ఉన్నదట స్త్రీలలో ముప్ఫయ్యో పడిలో ఉన్నవారిలో అత్యధిక సంఖ్యాకులు మార్షల్ స్టాలిన్ పట్ల అభిమానాన్ని ప్రకటించారు

## యజమాని యెడల గజరాజు విశ్వాసం

నాగపూర్, మే 17. యజమాని మొదటాటు దుస్సహమగుటచేత ఒక ఎనుగు నాయక్‌పూర్‌లో హృదయ చలనము ఆగిపోవడంవల్ల మరణించిందని యిక్కడికి వార్త వచ్చింది యజమాని మరణ వార్త అందినప్పటినుండి ఈ ఏనుగు ఆహారం ముట్టలేదు. యజమాని సమాధివద్ద ప్రాణాలు విడిచింది ఈ ఏనుగు మధ్యప్రదేశ్ ఎసెంబ్లీ సభ్యుడయిన శ్రీ మహేంద్రలాల్ చౌదరీగారిది మరణానంతరం ఈ ఏనుగును ఊరెగించారు

## స్వదేశముడిపదార్థాలతో వస్తువుల ఉత్పత్తి

### జాతీయ పరిశోధనాలయాలకు పారిశ్రామికుల తోడ్పాటు అవసరం

అంబాలా, మే 18• దేశంలో లభించే ముడిపదార్థాలతో వివిధ వస్తువులనూ ఉత్పత్తి చేయటానికి జాతీయ పరిశోధనాలయాలు కృషి చేస్తున్నవనీ, పారిశ్రామికులు ముందుకువచ్చి ఆ పరిశోధనలను ఉపయోగించుకుని ఉత్పత్తిని పెంచాలనీ భారతప్రభుత్వ శాస్త్రపరిశోధనాశాఖ కార్యదర్శి డాక్టర్ శాంతి స్వరూప్ భట్నాగర్ నేడిక్కడి వార్తర్స్ ఇండియా సర్వీస్ ఎసోసియేషన్‌ను ప్రారంభిస్తూ విజ్ఞప్తి చేశారు

జాతీయ పరిశోధనాలయాల పరిశోధనలనుగురించి ప్రస్తావిస్తూ ఆయన ఈ కింది అంశాలను వెల్లడించారు

"నేషనల్ ఫిజికల్ లాబొరేటరీ సూర్యరశ్మితో పంటదెసే పంకర్‌ను తయారుచేసింది ఇది ప్రపంచమంతటా ఆశ్చర్యంకలిగించింది ఈ

(2-వ పేజీ చూడుడు)

## మైసూరు స్పీకరు, ప్రెసిడెంటు

బెంగుళూరు, మే 17 కె సంపత్కుమారరావు, వి వెంకటప్పగౌడ్లు నేడు మైసూరు రాజభవనంలో రాజప్రముఖ్ సమక్షాన మైసూరు లెజిస్లేటివ్ కవున్సిలు, అసెంబ్లీ ప్రెసిడెంటు స్పీకర్లుగా ప్రమాణ స్వీకారం చేశారు

## హైద్రాబాద్ కాంగ్రెస్ పునర్నిర్మాణం

### నూత్న కార్యదర్శుల పదవీ స్వీకారం

హైదరాబాదు, మే 17. హైదరాబాదు ప్రదేశ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శులుగా నియమింపబడిన బళ్లారీమీర్జా, జి. వి. ప్రాణేశాచారి గార్లు ఇటీవలగాంధీ భవనంలో తమ పదవీ స్వీకారం చేశారు. ఈ పదవీ స్వీకార సమారోహానికి మాజీ అధ్యక్షుడు శ్రీ బిరియా, సహకారి డాక్టరు చెన్నారెడ్డి, మాజీ కార్యదర్శులు మాడపాటి రామచంద్రరావు, జనార్దనరావు దేశాయిలు హాజరైనారు.

కొత్త కార్యదర్శులకు స్వాగతం చెబుతూ కాంగ్రెసును బలిష్ఠంగానూ చైతన్యవంతంగానూ, మహోజ్వలమైన సంస్థగానూ చేసే ఉద్దేశాన్ని మనస్సులో పెట్టుకొని, వారు ప్రతి కాంగ్రెసువాదితోనూ సన్నిహిత సహచర్యం కొనసాగిస్తూ సహకార సమరస్ఫూర్తితో తమపని కొనసాగించడానికి ఎంతమాత్రం సందేహం లేదు" అని దిగంబర రావు బిందూగారన్నారు. మహోత్కృష్ట పరిస్థితులలో కాంగ్రెసు రథాన్ని నిరాటంకంగా నడిపించుకొని వచ్చిన వారి త్రయం కీర్తిని ప్రస్తుతించారు. సమర్థులూ అయిన కార్యదర్శులనూ డాక్టరు చెన్నారెడ్డిగారు అభినందించారు. ఎన్నికల్లో కాంగ్రెసు కొద్దిపాటి మెజారిటీతో గెలిచినప్పటికీ, ఇతర శాసన్సభ్యులకన్నా కాంగ్రెసువాదులు బయటకు వడిశే ప్రయత్నం తప్పించి, అన్ని వర్గాలవారినీ కూడగట్టుకొని సమరస్ఫూర్తితో, స్థిరసంకల్పంతో ఇండీ సాగించుకొని వచ్చిన వారి త్రయం కృషిని ప్రస్తుతించారు. సమస్యలూ అయితే, కాంగ్రెసు మహాకర్తలూ పరిస్థితిలో పడినప్పటికీ, మహా రాజకీయ కార్య ధురంధరుడైన శ్రీ రాజగోపాలాచారి మహా ప్రయత్నంతో ముందుకువచ్చి మద్రాసును కాపాడగలిగారు కాని, అన్నిరాష్ట్రాలకూ అటువంటి సేమర్థ ధురంధరులు దొరకడం కష్టం. కాబట్టి, సంస్థలో విచ్ఛిత్తి ఏర్పడకుండా, దానిబలిమికీ, బహుళత్వానికూ కాంగ్రెసులోని అధికార వర్గంవారు తగిన జాగ్రత్త వహించడం చాలా అవసరమైయున్నది. విడదూగారికన్నీ, ఆయన కార్యదర్శులకున్నూ ఇకముందు కాంగ్రెసు సంస్థలో పనుకటుంటే ప్రత్యక్ష సంబంధం ఉండకపోయినా వారి సలహాలూ సహకారాలు దానికి సహకారపడవలసి వస్తుంది. కాబట్టి, ఆ సహకారం అభివృద్ధికి యువజన కాంగ్రెసు సంఘమువారు ఈ విధమైన సేర్పరుచుట ముఖ్యవిషయమని అన్నారు. శిబిరములో శిక్షణ పొందిన తర్వాత యువకులు గ్రామాలకువెళ్లి తగిన ప్రచారము చేయాలిన్నారు. యువజన కాంగ్రెసు కార్యదర్శి తుండలి కృష్ణారావుగారు శిబిరములో 80 మంది సేవాదళ్ర ప్రతేణ సభ్యుల సంఖ్య హెచ్చుగలదని అశిస్తున్నామని అన్నారు. (స్వ వి)

## కృష్ణాజిల్లా కాంగ్రెస్ వ్యవహారాలు

### పునర్నిర్మాణానికి ఒక సూచన

గుడివాడ, మే 16: తూర్పు కృష్ణా జిల్లా కాంగ్రెస్ మాజీ సభ్యుడు కోగంటి రాజ కాపయ్యగారిల్లా వ్రాశారు.

కృష్ణాజిల్లాలో 12 అసెంబ్లీ స్థానములకు 10 కమ్యూనిస్టులు పోటీచారు అందువల్ల ఇతర రాజకీయ పార్టీలు నాయకులు, చాలా నిస్తేజులై పోయారు. కాంగ్రెసు ప్రచారం చాలా సన్నగిలి, ప్రజలకు, కాంగ్రెసు నాయకులు ప్రతినిధులు దూరమవుటయే, ఈ కమ్యూనిస్టు ప్రాబల్యమునకు కారణమని తెలిసిన విషయమే. కాబట్టి ప్రస్తుత కాంగ్రెసు ప్రభుత్వమేనా ఒక సూచన పంపాలో ప్రచారం సాగించి అమాయక ప్రజలను కమ్యూనిస్టుల మాయనుంచి మరల్చాలి.

ఈ జిల్లాలో కాంగ్రెసు కమిటీలు లేకపోవున్నవి. ఈ లోపం కమిటీలలోనూ కొన్ని గ్రామాలున్నాయి. అందువల్ల ఒకరికొకరు పొత్తులేకుండా, అసలు పని పరిటుపడి పోతూవచ్చింది ఇప్పటికైనా ఒకకమిటీ నిర్మరుచుకొని, పని చేయగల్గిన సూచన యువకులలో ఒక అవగాహన కమిటీ ఏర్పరుచుకుని పని చేస్తే బాగుంటుంది. నాయకులు, యువకులకు ప్రోత్సాహంయిచ్చి, పాలీ వర్గ భేదములను మరచి, సూచనలు శ్రద్ధతోటి పనిచేసి, పల్లె ప్రజల భాగ్యాన్నిలో తీర్చవలసి వుంటుంది.

### అంతర్జాతీయ సాంఘిక సమావేశం

మద్రాసు, మే 17: అంతర్జాతీయ సాంఘిక శాస్త్రసమావేశం లోగడ నిర్ణయించిన విధంగానే డిసెంబరులో మద్రాసులో జరుగుతుందని ఆ వ్యవస్థాపక సంఘం కార్యదర్శి ప్రకటించినది

ఈ సమావేశం మద్రాసులో జరుపడానికి రాష్ట్రప్రభుత్వం లోగడ అనుమతించలేదు మద్రాసు ప్రభుత్వం ఇప్పుడు సమావేశంజరుపడానికి అంగీకరిస్తూ తత్సంబంధమైన ఖర్చులకొరకు అభ్యర్థన సంఘానికి 5000 రూపాయలుకూడా గ్రాంటుచేసినది.

### జీవన వ్యయసూచీ

మద్రాసు, మే 17: మద్రాసు నగరంలోని కార్మిక వర్గాల జీవన వ్యయసూచీ సంఖ్య మే నెల తేదీతో అంతకుముందు నాలుగులో ప్రభుత్వం అర్థిక సంబంధమైన కార్యాలయం వారు విడుదలచేశారు. ఇది 1 శాతం పెరిగి 820. క్రితం నాలుగులోనే హెచ్చుగా లేదు, తగ్గనూలేదు.

### ముతకబట్ట ఎగుమతి

1 వ పేజీ తరువాయి

యించిన కోటాలలో 20, మే వరకు పెంటు వస్త్రపారిశ్రమకు కేంద్రప్రభుత్వం ఉత్పత్తియేగాక, మధ్యతరగతి వస్త్రాల ఉత్పత్తిగూడా సంతృప్తికరంగా వుంది.

ఈ పరిస్థితులలో ఎగుమతి కోటా నిర్బంధాలను పడలించడం అవసరమైనట్లు కాక కొనసాగించటం ప్రభుత్వం ఈ ప్రకటనలో స్పష్టంచేసింది. ఇందువల్ల ఎగుమతులు అనుకున్నదానికంటే ఎక్కువగా ప్రభుత్వం ఆశించింది.

### ప్రతిఎగుమతికోటాహెచ్చింపు

న్యూఢిల్లీ, మే 17: కొరత ప్రభుత్వము పాట్టిఎగుమతి కోటా 50 శాతం పెంచేస్తూ నిర్ణయించింది. ఇప్పటికే ఎగుమతి కోటా 80 శాతం వుంది. కాగా ప్రభుత్వమే 87 శాతం కుచ్చిపని. కొరత తీర్మానం నిరాకరించబడింది. మిల్లుల కమ్యూనిస్టు సభ్యులు ప్రతిపక్షంతో కలిసి తీర్మానం చేశారు. ఇద్దరు కాంగ్రెసు సభ్యులు సభకు రాలేదు.

## కాంగ్రెసు సేవకుల శిక్షణ శిబిరము

### సంజీవ రెడ్డిగారిచే ప్రారంభోత్సవం

అనంతపురం, మే 16: ఈ కాలంలో కాంగ్రెసు యువజన సంఘమువారు ఏర్పాటుచేసిన కాంగ్రెసు సేవకుల శిక్షణ శిబిరమును నిన్న సాయంకాలము ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు యస్. సంజీవరెడ్డిగారు ప్రారంభించారు. శిబిరము మాచవరంలోని వర్డన్ కోటలో ఏర్పాటు చేశారు. సభకు మాజీ మునిసిపల్ చైర్మన్ ఆర్. అచ్యుతరామయ్యగారు అధ్యక్షత వహించారు.

సంజీవరెడ్డిగారు ఎన్నికలకు పూర్వము తరువాత జరిగినట్లు ముఖ్యముగా ఆంధ్ర జిల్లాలలో కమ్యూనిస్టు ప్రచారమును ఎదుర్కొనుటకు తగినసిబ్బందీ చాలా అవసరమనీ, దానికొరకు యువజన కాంగ్రెసు సంఘమువారు ఈ శిబిరము నేర్పరుచుట ముఖ్యమైనదనీ అన్నారు. శిబిరములో శిక్షణ పొందిన తర్వాత యువకులు గ్రామాలకువెళ్లి తగిన ప్రచారము చేయాలిన్నారు. యువజన కాంగ్రెసు కార్యదర్శి తుండలి కృష్ణారావుగారు శిబిరములో 80 మంది సేవాదళ్ర ప్రతేణ సభ్యుల సంఖ్య హెచ్చుగలదని ఆశిస్తున్నామని అన్నారు. (స్వ వి)

## కృష్ణాజిల్లా కాంగ్రెస్ వ్యవహారాలు

### పునర్నిర్మాణానికి ఒక సూచన

గుడివాడ, మే 16: తూర్పు కృష్ణా జిల్లా కాంగ్రెస్ మాజీ సభ్యుడు కోగంటి రాజ కాపయ్యగారిల్లా వ్రాశారు.

కృష్ణాజిల్లాలో 12 అసెంబ్లీ స్థానములకు 10 కమ్యూనిస్టులు పోటీచారు అందువల్ల ఇతర రాజకీయ పార్టీలు నాయకులు, చాలా నిస్తేజులై పోయారు. కాంగ్రెసు ప్రచారం చాలా సన్నగిలి, ప్రజలకు, కాంగ్రెసు నాయకులు ప్రతినిధులు దూరమవుటయే, ఈ కమ్యూనిస్టు ప్రాబల్యమునకు కారణమని తెలిసిన విషయమే. కాబట్టి ప్రస్తుత కాంగ్రెసు ప్రభుత్వమేనా ఒక సూచన పంపాలో ప్రచారం సాగించి అమాయక ప్రజలను కమ్యూనిస్టుల మాయనుంచి మరల్చాలి.

ఈ జిల్లాలో కాంగ్రెసు కమిటీలు లేకపోవున్నవి. ఈ లోపం కమిటీలలోనూ కొన్ని గ్రామములున్నాయి. అందువల్ల ఒకరికొకరు పొత్తులేకుండా, అసలు పని పరిటుపడి పోతూవచ్చింది ఇప్పటికైనా ఒకకమిటీ నిర్మరుచుకొని, పని చేయగల్గిన సూచన యువకులలో ఒక అవగాహన కమిటీ ఏర్పరుచుకుని పని చేస్తే బాగుంటుంది. నాయకులు, యువకులకు ప్రోత్సాహంయిచ్చి, పాలీ వర్గ భేదములను మరచి, సూచనలు శ్రద్ధతోటి పనిచేసి, పల్లె ప్రజల భాగ్యాన్నిలో తీర్చవలసి వుంటుంది.

### అంతర్జాతీయ సాంఘిక సమావేశం

మద్రాసు, మే 17: అంతర్జాతీయ సాంఘిక శాస్త్రసమావేశం లోగడ నిర్ణయించిన విధంగానే డిసెంబరులో మద్రాసులో జరుగుతుందని ఆ వ్యవస్థాపక సంఘం కార్యదర్శి ప్రకటించినది

ఈ సమావేశం మద్రాసులో జరుపడానికి రాష్ట్రప్రభుత్వం లోగడ అనుమతించలేదు మద్రాసు ప్రభుత్వం ఇప్పుడు సమావేశంజరుపడానికి అంగీకరిస్తూ తత్సంబంధమైన ఖర్చులకొరకు అభ్యర్థన సంఘానికి 5000 రూపాయలుకూడా గ్రాంటుచేసినది.

### జీవన వ్యయసూచీ

మద్రాసు, మే 17: మద్రాసు నగరంలోని కార్మిక వర్గాల జీవన వ్యయసూచీ సంఖ్య మే నెల తేదీతో అంతకుముందు నాలుగులో ప్రభుత్వం అర్థిక సంబంధమైన కార్యాలయం వారు విడుదలచేశారు. ఇది 1 శాతం పెరిగి 820. క్రితం నాలుగులోనే హెచ్చుగా లేదు, తగ్గనూలేదు.

### ముతకబట్ట ఎగుమతి

1 వ పేజీ తరువాయి

యించిన కోటాలలో 20, మే వరకు పెంటు వస్త్రపారిశ్రమకు కేంద్రప్రభుత్వం ఉత్పత్తియేగాక, మధ్యతరగతి వస్త్రాల ఉత్పత్తిగూడా సంతృప్తికరంగా వుంది.

ఈ పరిస్థితులలో ఎగుమతి కోటా నిర్బంధాలను పడలించడం అవసరమైనట్లు కాక కొనసాగించటం ప్రభుత్వం ఈ ప్రకటనలో స్పష్టంచేసింది. ఇందువల్ల ఎగుమతులు అనుకున్నదానికంటే ఎక్కువగా ప్రభుత్వం ఆశించింది.

## 'జీవభూమి' నాటక ప్రదర్శనం

### రాయలసీమ జమీందారికి రు 2 వేలు వసూలు

తిరుపతి, మే 18: రాయలసీమలో జమీందారుల్లో బాధపడుతున్న వారి సహాయార్థం ట్రిప్లికేన్ సైన్ ఆర్ట్స్‌క్లబ్ వారు నిన్న సాయంకాలం గవర్నరు శ్రీ ప్రకాశగారి సమక్షంలో రసికరంజనీహాలులో 'జీవభూమి' అనే తమిళ నాటకాన్ని ప్రదర్శించారు. ఈ నాటకం ఏర్పాటు చేసిన శ్రీ వి. నాగయ్యగారు గవర్నరుగారికి, ప్రేక్షకులకు స్వాగతం చెప్పారు. ఏవేవో వుద్యోగాలు చేసుకొంటూ ట్రిప్లికేన్ సైన్ ఆర్ట్స్‌క్లబ్ పేరిట సమావేశమైన యీ తమిళ యువకులు కాయలసీమలో జరిగిన కరువు బాధితులను పడుతున్న బాధలను గుర్తించి, వారికి సహాయం చేయాలని ప్రయత్నించటం తమకెంతో సంతోషం కలిగించిందంటూ, యీ యువకులు ప్రకటించిన ఔదార్యాన్ని అందరూ ఆలకర్చుకొంటే రాజకీయ రంగంలోనూ రాష్ట్ర రక్షా తలయెత్తి తమిళ ఆంధ్ర విభేదభావాలు సమసిపోగలవని ఆశించారు. రాయలసీమలో జానపదులు కురవకపోవటాన్ని గూర్చి ప్రస్తావిస్తూ, ప్రకృతి ఈవిధంగా మానవుని అవసరాలపట్ల అలక్ష్యభావం ప్రదర్శిస్తున్న దంటే అందుకు కారణం, మానవుడు ప్రకృతిని నిర్లక్ష్యం చేసివుండటమేనని, మానవుడు నడవడికపట్ల భగవంతునికి కలిగిన కినుకకు అదే పర్యవసానం ప్రత్యక్ష చిహ్నమనీ హెచ్చరించారు భగవంతునిపై మానవులకుండే విశ్వాసాన్ని ధ్వంసం చేయాలని చూస్తున్న దుష్టశక్తులున్నవిగా కనిపిస్తున్నవని అన్నారు. ఇటీవల జరిగిన కరువు పరిస్థితులకు ప్రతిస్పందనగా ఆదిలో కొద్దిమంది తమిళులు ఏకదళ్రాష్ట్ర ఏర్పడ జరిపించే ఆచారం అనులలోకి తెచ్చేందుకుని కూడా కోరారు. రాయలసీమ జమీందారులు నిధికోసం యీ నాటకాన్నిచూసి రుయ్యటికి రు 2126/- ఈ జనులకు చేయుగలిగారనీ చెప్పి ఆమేరకు చెక్కు గవర్నరుగారికి అందజేశారు. ఇంకా కొంత మొత్తాన్ని వసూలుచేసి అందజేయగలమని కూడా చెప్పారు.

### గవర్నరు ప్రశంస

గవర్నరుగారు యీ మొత్తాన్ని కృతజ్ఞతా పూర్వకంగా స్వీకరిస్తూ, ఈ మధ్య కాలంలో ప్రజలు ఎదుర్కొన్న కష్టనష్టాలను ధైర్యంతో భరించి, ఆదుకొనే ప్రయత్నాలు చేసినందుకు అభినందించారు. ఈ సందర్భంలో ప్రజలు ఎదుర్కొన్న కష్టనష్టాలకు ప్రభుత్వం కూడా తన వంతుగా ఎంతో కృషి చేసిందని చెప్పి, నాటకరచయితకు, నటులకు, నాటకప్రదర్శనకు అభినందించారు.

### శ్రీకాళహస్తి సైన్ ఆర్ట్స్‌క్లబ్ అధ్యక్షుడు మి. టి. ఎస్. చారిగారు గవర్నరుగారికి, నాగయ్యగారికి ధన్యవాదాలు అర్పించి, నాటకరచయిత ఎస్. కొత్తమంగారిని పరిచయం చేశారు. సభలయ్యాకలో కొంతసేపు రాయలసీమలో కరువు పరిస్థితులను గూర్చి ప్రస్తావిస్తూ, ఇటీవలి కొద్దిమంది తమిళులు ఏకదళ్రాష్ట్ర ఏర్పడ జరిపించే ఆచారం అనులలోకి తెచ్చేందుకుని కూడా కోరారు. రాయలసీమ జమీందారులు నిధికోసం యీ నాటకాన్నిచూసి అందజేయగలమని కూడా చెప్పారు.

## పైగా అమీర్లకుకూడ రేషనింగు నిర్బంధం

### మిసహాయింపు తీసివేత

హైదరాబాదు, మే 17: హైదరాబాదు, సికిందరాబాదు నగరాలలో చట్టబద్ధమైన రేషనింగు ప్రవేశపెట్టినది. లాగాయతు రేషనింగు నిర్బంధమైనదంటూ పైగా అమీర్లకూ (పెద్దపెద్ద జాగీర్దార్లు) ఘనవంతులకూ మినహాయింపు కల్పించబడ్డారు. ఇటీవల ప్రభుత్వం ఈ మినహాయింపు రద్దుచేసి వేశారు. ఆ పెద్దలు మాకు ఇకమీదట రేషన్ అవసరిస్తారనే రేషన్ కార్డులు తీసుకోవలసినదని ఇటీవల ఒక పత్రికా ప్రకటన వెలువడింది.

### హైదరాబాద్ రోడ్డు రవాణా శాఖకు విపరీతనష్ట

సికింద్రాబాదు, మే 17: యం. ఆర్. టి. సంస్థవారి విడగొట్టబడాని పూర్వం సంస్థకు కలిగిన నష్టం రూ. 50 లక్షల రూపాయలు కాగా ఇప్పుడు పెట్టుబడులు పోగు ప్రయాణపన్నులు ప్రస్తుతం విపరీతమైన నష్టంతో నడిచేస్థితిలో వెలుగుతున్నది. ఒక్క 10 రోజులకే రూ 2 12 లక్షలవరకు తగిలినట్లు శాఖ కార్యాలయ ప్రతినిధి ఒకరన్నారు. అసలు 'సరకులరాణా' ఎక్కడ ఉన్నదీ తెలుసుకోవడానికి డిపార్టుమెంటు పెద్దలు బహు కష్టపడుతున్నారు.

## పేప్సు ఎసెంబ్లీలో ప్రభుత్వ విజయము

### కాత తీర్మాన నిరాకరణ

పాటియాలా, మే 17. పెప్సూ ఎసెంబ్లీలో నేడు ప్రభుత్వవారు, ప్రతిపక్షంవారి బలాబలాలు తూచుకొన్నారు. పోలింగులోకు లోగడ ప్రవేశపెట్టిన కాత తీర్మానం తిరస్కరించబడింది. ప్రభుత్వపక్షానికి 80 వోట్లు, ప్రతిపక్షానికి 27 వోట్లు వచ్చినవి. కాత తీర్మానం నిరాకరించబడింది. సంగ్రూరు కమ్యూనిస్టు సభ్యులు ప్రతిపక్షంతో కలిసి వోటుచేశారు. ఇద్దరు కాంగ్రెసు సభ్యులు సభకు రాలేదు.

### నదుల నీటిమట్టాలు

మద్రాసు, మే 17: నేటి కాళ్ళాంధ్రాలో నదులు, రిజర్వాయర్‌లలోని నీటిమట్టాలు ఇలా ఉన్నవి: పెరియార్ (15 మే) 24.9 అడుగులు. పాపనాశం (15 మే) 35.35 అడుగులు. మెట్టూరు (15 మే) 36.25 అడుగులు. కృష్ణా (16 మే)-2.0 అడుగులు. కోయిలేరు (16 మే)-[illegible] అడుగులు.

## పాకిస్తాన సభల్లో ప్రాతినిధ్యం

### తూర్పు బెంగాల్‌ను తృప్తి పరచడానికి కరాచీనిర్ణయం

కరాచీ, మే 17: తూ. పాకిస్తాన్ జనాభా 560 లక్షలూ, పశ్చిమ పాకిస్థాన్ జనాభా 440 లక్షలూ అయినప్పటికీ, కేంద్ర పార్లమెంటులోని ఉభయ సభల్లోనూ రెండు ప్రాంతాల ప్రాతినిధ్యం సమానంగా ఉండాలని కొత్త రాజ్యాంగ పరిషత్తు ఏర్పాటుచేసిన వోటింగుహక్కుల సబ్‌కమిటీ సిఫారసు చేసింది. ఎగువ సభల్లో బెలూచిస్థాన్‌తోసహా, అన్ని రాష్ట్రాలిలా సమాన ప్రాతినిధ్యం ఉండాలనీ, దిగువ సభలో జనాభాను పట్టి ప్రాతినిధ్యం ఉండాలనీ 1950 సెప్టెంబరులో రాజ్యాంగసభ మౌలిక హక్కుల కమిటీ చేసిన సిఫారసులకు ఇది విరుద్ధంగా ఉన్నది.

పాకిస్థాన్ పార్లమెంటు ఎగువ సభలో 120 మంది సభ్యులు ఉండాలని వోటింగ్ హక్కుల సబ్‌కమిటీ సిఫారసు చేసింది.

రాజ్యాంగ మౌలికసూత్రాల కమిటీ 1950 లో సమర్పించిన ప్రతిపాదనలకు తూర్పు పాకిస్థాన్ నుంచి అభ్యంతరపరచలు వచ్చినవి. తూర్పు పాకిస్థాన్‌ను తన వలసరాజ్యంగా మార్చటానికి పశ్చిమ పాకిస్థాన్ ప్రయత్నిస్తున్నదని ఆరోపించబడింది. ఈ ఆరోపణకు ఫలితంగా మౌలికసూత్రాల కమిటీ ప్రతిపాదనలు అమలు జరగలేదు. వోటింగ్ హక్కుల సబ్‌కమిటీ సిఫారసుల్లో తూర్పు పాకిస్థాన్‌కు ఎగువ సభలో కావలసిన వాటికన్న ఎక్కువ సీట్లూ, దిగువ సభలో తక్కువ సీట్లూ రానలవు. దీని మీద ఆ ప్రాంతవాసులు ఎట్లా ఉంటుందో చూడవలసివున్నది.

## రాబడిపన్ను వాటాల నిర్ణయం

### వాణిజ్యమండలి సూచనలు

న్యూఢిల్లీ, మే 17: కేంద్రానికీ, రాష్ట్రాలకు మధ్య రాబడిపన్ను పంపిణీ విషయమై ప్రస్తుతం అనుసరిస్తున్న పద్ధతిని మార్చేందుకు పిటిషనర్ల భారత వాణిజ్యమండలి, పరిశ్రమల సంఘం వారు సైనాస్సు కమిషన్‌వారికి ఒక విజ్ఞాపనాన్ని పంపుకున్నారు.

రాబడిపన్ను ఆదాయం పెరగడాన్ని బట్టి, రాష్ట్రాలు ఇట్టి కోరికను కోరడం సమంజసమే అయినా, కేంద్ర ప్రభుత్వం బాధ్యతలెరుగుకూడా పెరగడాన్ని గుర్తించవలసిన అవసరం గూడా ఈ సందర్భంలో అవసరమని వీరు ఈ విజ్ఞాపనలో చెప్పుకున్నారు.

అదీకాక, దేశరక్షణకు, దేశంపర్యవసరాలకు అవసరమైనన్ని నిధులు ఇవ్వకపోవడం ప్రభుత్వం ఆర్థికంగా బలహీనపరచేయడం ఎంతమాత్రం సుందరికాదని కూడా చెప్తున్నారు. పైగా కేంద్ర ఆర్థికంగా బలహీనం పుండడమే రాష్ట్రాలకు గూడా ఎంతో లాభదాయకం. జరిగిన కొద్ది సంవత్సరాల్లోను, గ్రాంటులద్వారా నేమి, అప్పుల ద్వారా నేమి తమ రాష్ట్రాలకు కేంద్రంనుంచి 189 కోట్లకూడా వచ్చియున్నవి కొంగర్గాయి. ఇందులో ఇంకా నిష్కర్షగా చెప్పాలంటే ఇప్పటికు తమ పరిస్థితిలో రాష్ట్రాలు జాటాను గమనించి కూచ్చుంటే చక్కగా వుండేది. ఇప్పటికీ ఎక్కువ కాలం ఎదురుచూడకుండా రాష్ట్రాలు ఎక్కువ పన్నుల్ని వసూలుచేసి, ఇతరత్రా ఆదాయాన్ని పెంచే ఏర్పాట్లనుగూర్చి ఆలోచన ఎక్కువ కావలసివుంది. ఈ అన్ని కారణాలవల్ల, ఇప్పటికు వున్నపద్ధతి ఎంతమాత్రం మార్చేయరాదు. ఒకవేళ మార్చినా, తమ కేటాయింపులు పెంచకపోతే కేంద్రప్రభుత్వం విజ్ఞప్తి చేశారు.

## నెల్లూరులో పోలీసు కానిస్టేబుల్ ఆత్మహత్య

నెల్లూరు, మే 18 ఎ. రమణరావయ్య అనే పోలీసు కానిస్టేబులు నేడు ఉదయం 8-45 కి జిల్లా ట్రెజరీ ఆఫీసు కాపలా డ్యూటీలోవుండే, తన చేతిలోని తుపాకీతో గుండెలలో కాల్చుకొని మరణించాడు. ఈ సంగతి తెలియడంతోనే కలెక్టరు, పోలీసుకెక్టరు, ట్రెజరీ మేజిస్ట్రేటు కెక్టరు డి. ఎస్. పి., డి. ఐ. ఎస్. పి. ఇతర పోలీసు ఉద్యోగులు అక్కడికి వెళ్లి చూశారు. ట్రెజరీ వీధులు భద్రంగా వున్నాయని ట్రెం. డి. కలెక్టరుగారు చెప్పారు. పోలీసు విచారణ జరుగుతున్నది. (స్వ. వి.)

## వస్తు ఉత్పత్తి

1 వ పేజీ తరువాయి

కరకరను ఎక్కడికిపడితే అక్కడకు తీసుకునివెళ్లటం కుదురుగా ఉంటేట్లు చేయటంతోపాటు, దాని పైభాగ తగ్గించటానికి శాస్త్రజ్ఞులు ఇప్పటికు పని చేస్తున్నారు

సూర్యుడి వేడిలోని ఉష్ణశక్తితో విద్యుచ్ఛక్తిని పనిచేయించే పద్ధతి కూడా కొరియా ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం కాబట్టి అమెరికా శాస్త్రజ్ఞులు పరిశీలిస్తున్నారు. మనదేశంలో దొరికే వస్తువులతోనే అచ్చటికా, దూష్టిలేటింగ్ పరాలను తయారు చేస్తున్నారు.

శాస్త్రజ్ఞులు ట్రేడ్ యూనియన్లను ఏర్పాటుచేసుకుంటే, పోటీలేకుండా ఒకరికొకరు తోడ్పడుతూ ఉండవచ్చును" అని అయన కొనియాడారు.

## రాష్ట్రంలో కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీ సంఘటన

### కేంద్రకమిటీ నియామకం

మద్రాసు, మే 17: కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీకి చెందిన ఆంధ్ర, తమిళ, కేరళ దక్షిణ కేరళ ప్రతినిధులు ఇవ్వాళ ఉదయం శ్రీ ప్రకాశం పంతులుగారి ఇంటివద్ద సమావేశమై పార్టీ వ్యవహారాలను చర్చించారు.

ప్రభుత్వ ఏర్పడిన తరువాతి పరిస్థితులను చర్చించి తన తొట పార్టీ శాఖలకు ఏర్పాటు చేయుటకు వున్న పోట ఆడిహాక్ కమిటీలను కట్టు దిట్టము చేయుటకు వంటనే చర్యలు తీసుకోవాలని సమావేశంలో నిర్ణయించారు. పార్టీలకు విరిగిన చేర్పాలని కూడ తీర్మానించారు.

కాన్పూరులో పార్టీ నిర్వహణనిమిత్తం ఈ క్రింది సభ్యులతో ఒక కేంద్ర సంఘమును నియమించారు. శ్రీ టి. ప్రకాశం (అధ్యక్షుడు) ఎస్. వి. ఆదిత్యన్, కె. సి. నిత్యానందం (ఉపాధ్యక్షులు) ఎ. ఆర్. వి. ఆచారి (జనరల్ కార్యదర్శి) కె. కె. దొరైస్వామి కె. వి. ఎస్. వి. కొండయ్య (సహాయ కార్యదర్శులు) కాకుభద్రరాజు, కె. సీతారామయ్య జాన్ టి. వి. ఎస్. పలపతి రావు, కె. విశ్వనాథం కె. రామచల్లపరిక్షణ కె. ఆర్. కరంత్, కోకిల్ చేయంత్, యం. కె. జాకాదరన్ యం కె. గోవిందమీనన్ (సభ్యులు)

కేంద్రకమిటీలో ఆమోదం నిమిత్తం ఈ పేర్లను పిల్లికి పంపారు. అమోదానికి లోబడి ఈ కమిటీ ఇవ్వాళటి నుండి అమల్లోకివచ్చి పనిచేస్తూ వుంటుంది. ఈ కమిటీ ప్రథమ సమావేశం జూన్ మొదటి వారంలో జరుగుతుంది.

## రాష్ట్రంలో కమ్యూనిస్టు సమస్య

### కేంద్రమంత్రి పంతులుగారి ప్రకటన

మద్రాసు, మే 17: రాష్ట్రంలో కమ్యూనిస్టు సమస్యకు సంబంధించి కేంద్ర సమాచార శాఖామంత్రి శ్రీ పంతులుగారి ప్రకటన ఇలా వుంది: "ఇటీవల జరిగిన పరిణామాలు ఆంధ్ర ప్రజలకు ఆందోళనను కలిగించినట్లు నాకు తెలుసు. ఆ ప్రజలకు నా సానుభూతి తెలియజేస్తున్నాను. ఆ ప్రజలు ఆందోళనకు గురికాకుండా ధైర్యంగా వుండాలని నా కోరిక

# 4 కారణములు-

పల నేషనల్-ఎకో రేడియోలే

మీరు కొనుటకు అత్యుత్తమైనవి

● గ్రొత్త తక్కువ ధరలు
ఎక్కువ పదార్థతతో అధిక సంఖ్యలలో ఉత్పత్తి యగుటచే విశేష జాగ్యతగల నేషనల్ ఎకో రేడియోలకు మునుపటి పూర్వమెన్నడూ అప్పుడపుడే తక్కువ ధరలకు మీరు కొనగలరు



(ప్రత్యేక) A-154 నేషనల్ ఎకో బారి ఉత్తమోత్తమ రేడియో 5 బల్బ్ వ్యాండ్ స్పెషల్ హుకాతో హెడ్ ఎర్త్ కెపాసిటీ-తెలుగు పదములు

● ఎక్కువ నమ్మకమైనవి
ఇబ్బందులు లేకుండా పని చేయుటకు ఏలనంటే నేషనల్ ఎకో బారి కష్టతరమైన పరీక్షలలో సగ్గిన భాగములు మాత్రమే వీటిలో ఉపయోగించబడినవి ఇతర రేడియోలకు "టాలుకో" అనే భాగములు తిరస్కరించబడినవి.



A-146 ఎ. సి. U-146 ఎసి-డిసి B-146 డైరెక్టుగా పనిచేయు 5 బల్బ్ వ్యాండ్ స్పెషల్ 3 బల్బ్ రేడియో

● "మాన్సూన్ నైడ్"
నేషనల్ ఎకో రేడియోలు అన్నిచోటలందు ఏకకాలంలో ఉపయోగించుటకు తగిన చేస్తాయి. ఏలనంటే అన్ని భాగములు మూలలున్న 16 పట్టణాలలో జాతావరణ మార్పులు చెంది పనిచేయుట్లు చేయబడినవి—యిదే "మాన్సూన్ నైడ్".



B-132-1, స్టాండర్డ్ 3 బల్బ్ వ్యాండ్ డైరెక్టుగా పనిచేయు 4 బల్బ్ 3 వ్యాండ్

● కొనటం తేలిక
పెంతం ఖరలో బారీ భాగములను మాత్రమే చెల్లించి మీరు యే నేషనల్ ఎకో రేడియోనైనా యింటికి తీసుకుపోవచ్చును. ఏలనగా పైకము లేని లేకుండా నెలల చెల్లింపు పద్ధతులో సులభమైన నెల వారీ వాయిదాలుగా చెల్లించవచ్చును.

ఎకో సూపర్ 5 బల్బ్ వ్యాండ్ 3 వ్యాండ్ ఎసి మరియు ఎసి డిసి

## నేషనల్-ఎకో రేడియో

జనరల్ రేడియో & అప్లయెన్సెస్ లి
పాత్రికి విక్రయించువారు:
1/15, మౌంట్ రోడ్డు, మద్రాసు
86/79, విక్టోరియా వెస్టురోడ్డు, బెంగుళూరు.
బొంబాయి - కలకత్తా - ఢిల్లీ



## ప్రకటన

ఇండియన్ కంపెనీస్ అక్టు, 1913 విభాగము నందు (వివిధ విభాగములలోనున్న) జనపార్ట్ బాక్స్ లిమిటెడ్, విజయవాడ, విజయవాడను

బాకీదార్ల (Creditors) సమా వేశము. 21-6-1952

కంట్రిబ్యూటరీల (Contributories) సమా వేశము 22-6-1952

పై తెల్పిన కంపెనీకు సంబంధించి కంపెనీ లిక్విడేటర్లతో కూడు వ్యవహరించుటకొరకు తగిన కమిటీని నియమించు తలపెట్టబడియు, లేదనియు, నిర్ణయించుటకొరకు ఆరుగు ఎవరు సభ్యులుగా ఉండవలసినదియు నిర్ణయించు నిమిత్తము పై ఆక్టులోని 176-ఎ సెక్షను ప్రకారము ముద్రాసు హైకోర్టు వారు పంపిన కంపెనీయొక్క బాకీదార్ల యొక్కయు, కంట్రిబ్యూటరీల యొక్కయు సమా వేశములను ఏర్పాటు చేయవలసినదిగా ఆదేశించి యున్నారు. అందువలన విజయవాడలోని కంపెనీయొక్క రిజిస్టర్డు ఆఫీసులో, బాకీదారుయొక్క అట్టి సమా వేశము 1952, జూన్ 21 వ తేదీ మ. 3 గంటలకును, కంట్రిబ్యూటరీలయొక్క అట్టి సమా వేశము 1952, జూన్ 28 వ తేదీ మ. 2 గంటకును జరుపబడునదనియు, అట్టి వేళకు, అట్టి చోట సదరు కంపెనీయొక్క బాకీదారులు, కంట్రిబ్యూటరీలును యావత్మందియగు వారు తమ తమ అప్పులకు తగిన రుజువులతో కూడు ఇందుయోలుముగ కోటీసు ఇవ్వడమైనది.

బాకీదార్ల బాకీల ఋజువులకు-కడపటి తేది 1-7-1952

పై తెల్పిన కంపెనీయొక్క బాకీదార్లు, ఇండియన్ కంపెనీస్ అక్టు 1913 క్రింద ముద్రాసు హైకోర్టువారి నిర్మాణమునకు అనుబంధములో ఇవ్వబడిన 237 వ నెం. ఫారం నమూనాలోని అధ్యక్షులుగా తమ పేర్లను, చిరునామాలను, తమకు అప్పులు లేక కలియు తమ వివరములను తమకు అప్పులు ఉన్నట్లు తమ వివరములను ఇందు తేదీకి ముందు ఇందుయోలుముగ కోటీసు ఇవ్వడమైనది.

"జనపార్ట్ బాక్స్ లిమిటెడ్"
అని తెలియజేయడం
సినిమా థియేటరు
అమ్మగారుమనకు
అభిమాన కోరదగినదైనది.

కోనరాజు సూర్యనారాయణ,
అండ్ కొల్లి విశ్వనాథం
అభిమానులు విశ్వేశుడ్లు"



గుడ్డ మీద "Sanforized" (సాన్ఫోరైజిడ్) ముద్రను చూడకోరని వ్యక్తియొక్క చిత్రము

దుస్తులు కొనేటప్పుడు జాగ్రత్త "Sanforized" (సాన్ఫోరైజిడ్) గుడ్డతో కుట్టబడినవి మంచి కట్టి కాలి వేయుడు

కాని అది బిన్నివారి సాన్ఫోరైజ్డ్ SANFORIZED క్రుంగించ బడిన గుడ్డ అయి ఉండాలి

ప్రముఖవారులు బిన్నీ & కం SANFORIZED (సాన్ఫోరైజ్డ్)-క్రుంగించబడిన ప్రేమీ మార్కుగల ఉపయోగించుటకు దిగ్విజయ అయినవారు

తి బంగారుపు తి కాటన్ కం తి ముద్రాసు | తి కెంబ్రిక్ తి కాటన్, గాబర్డిన్ తి సిల్క్ కం. తి బెంగుళూరు మిల్


## పంచాయతీల చట్టం

### సవరణకు ప్రభుత్వ యోచన

ముద్రాసు, మే 16: పంచాయతీల చట్టమునకు కొన్ని సవరణలు చేయుట అవసరమని ముఖ్యమంత్రి ఇవ్వాళ అన్నారు.

ఈ విషయంలో మీ అందరి అభిప్రాయ మేమిటని ముఖ్యమంత్రి పత్రికా ప్రతినిధులను అడిగగా అందరూ ఏకగ్రీవంగా సవరణలు అవసరమే అభిప్రాయం ఇచ్చారు. దానిమీద పంచాయతీ చట్టమును సవరించుట అవసరమే నని ముఖ్యమంత్రి అన్నారు.

## రాష్ట్రంలో ధాన్య సేకరణ పెరుగుదల

ముద్రాసు, మే 16: ముద్రాసు రాష్ట్రంలో మే 10 వ తేదీతో అంతమైన వారంలో ధాన్య సేకరణ అంతకు క్రితంవారం కంటే 1825 టన్నులు పెరిగింది. ఈ వారమున మొత్తం మీద 14347 టన్నులు లభించాయి. జిల్లా వారీగా సేకరణ యీ రీతిగా జరిగింది తూ॥ గోదావరి 1091 (966) గుంటూరు 967 (1480) కృష్ణ 1859 (1970) నెల్లూరు 216 (117) మలబారు 204 (251) సేలం 357 (587) తంజావూరు 2154 (2554) పశ్చిమ గోదావరి 7576 (4184) (పాతవిగా అంకెలు సవరించిన వారంలో సేకరణ అయినవి.)

రాష్ట్రం మొత్తంమీద పైవారంలో 454191 టన్నుల బియ్యం నిలవ ఉండింది. అంతకు ముందు వారంలో 452271 టన్నుల నిలవ కొన్నిటి పగిలిన నిలవ మొత్తం 81183 టన్నుల నుండి 85887 వరకు పెరిగింది. నగరంలో 15 వ తేదీని 16080 టన్నుల బియ్యం 88 రోజులకు సరిపోగల పరుపు యున్నది.

### చైనానుండి మైలో

ముద్రాసు, మే 16 యూస్ యస్ సెడాన్ అనే స్టీమరు చైనా నుండి 10188 టన్నుల మైలోతో మే 15 వ తేదీ ముద్రాసు రేవుకు వచ్చింది. అందులో 6188 టన్నుల ముద్రాసుకు 4000 టన్నుల మైలో మధురకు పోయేటందుకు కేటాయించబడినది.

## గోధుమ ధరలు

క్రొత్త గోధుమల ధరను తగ్గించాలని ఈ ప్రభుత్వం ఇండియా ప్రభుత్వాన్ని వత్తిడి చేసిందా?

ప: చెప్పుకోవలసినదేమీ లేదు. బారీకి పుర్రెకు అర్థిక చిక్కులు వారికి పుట్టాయి గోధుమలకు జాలు ఎక్కువ ధరలభాగ్యాన్నివస్తోంది. ధర తగ్గించటానికి ప్రయత్నిస్తాం గోధుమను మీద కంట్రోలు తీసి వేయటానికి వీలు లేదు అది ప్రభుత్వ సబ్సిడీ ఇచ్చి అమ్ముతున్నది వస్తువు.

గోధుమ తినటం మొదలైన తిండి జాతి రాష్ట్రప్రజలు ఆరోగ్యం జాగ్రత్త కలవారలుగా తృప్తిగా తిన్నారు ఎక్కువ జాలా గోధుమ బాజరా ఎక్కువ అవుటకు వత్తిడిలు ప్రజారంగ చేయాలని ముఖ్యమంత్రి అన్నారు.

## చేనేత పరిశ్రమకు సహాయం

### పరిశీలనకు ప్రత్యేక కమిటీ నియామకం

ముద్రాసు, మే 16: చేనేత పారిశ్రామికుల ఇబ్బందులను పరిశీలించి సహాయకర్యములగూర్చి సలహా ఇచ్చేందుకు మొత్తంప్రభుత్వం ఒక ఉపసంఘమును నియామించిందని ముఖ్యమంత్రి ఇవ్వాళ పత్రికావిలేకరులకు గోష్ఠిలో చెప్పినారు. ఈ ఉపసంఘంలో మంత్రులు శ్రీ యు. కృష్ణారావు, శ్రీ కె. సుబ్రహ్మణ్యం, శ్రీ ప్రకాశంపంతులు ఎం. ఎల్. ఎ. ఎ. సుబ్బారావు పంతుల రిజిస్ట్రారు మరియు కలెక్టరు కంట్రోలు వస్త్రపుల డైరెక్టరు సభ్యులుగా ఉంటారని ముఖ్యమంత్రి తెలియజేశారు. ఈ కమిటీ జూను 29 వ తేదీ సమావేశమౌతుంది.

## సుప్రీముకోర్టు డిప్యూటీ రిజిస్ట్రారు

ముద్రాసు మే 16: ముద్రాసు హైకోర్టు రిజిస్ట్రారు శ్రీ ఎస్. శ్రీనివాసయ్యగారు జూను 1 నుండి సుప్రీముకోర్టు డిప్యూటీ రిజిస్ట్రారుగా నియమింపబడ్డారు. అందువలన ముద్రాసు హైకోర్టులో మూడుగా నుండే శ్రీ ఆర్. జయరామయ్యగారు కార్యాలయగా రిజిస్ట్రారుగారు శ్రీ కె. కృష్ణస్వామిగారు డిప్యూటీరిజిస్ట్రారు మాత్రమే గారు, శ్రీ ఎస్. వి. కె. శ్రీనివాసాయంగారు అసిస్టెంటులో కొనసాగి కార్యాలయ డిప్యూటీ రిజిస్ట్రారుగారు శ్రీ వి. టి. కందిస్వామిగారు అసిస్టెంటుల్ రెఫరీగను వ్యవహరిస్తారు.

## దక్షిణ రైల్వే ఆంధ్ర కళామండలి

ముద్రాసు, మే 16: దక్షిణ రైల్వే ఆంధ్ర కళామండలి సమా వేశమై శ్రీ ఎ. వేణుగోపాలరెడ్డిని అధ్యక్షుడుగను శ్రీ టి. రామచంద్రరావును కార్యదర్శిగను శ్రీ కె. వేంకటేశ్వర్లును ట్రెజరరుగను ఆర్. శ్రీశైలంను ఆడిటర్‌గను, వి. సెందిలయ్యను, యం. రాధాకృష్ణమూర్తి పరోపకార్యదర్శులుగను జి. వేణుగోపాల్, టి. లక్ష్మణరావు రైల్వేయిన్స్‌గను ఎన్నుకున్నారు.

ముద్రాసు, మే 17: కామ్సోమోలు యూనియన్ మాగాణుగోడు మెరీనాలో ఎల్ చ్యూంగ్ యం దు మే 18 నుండి ఒక పబ్లిక్ మీటింగు ఏర్పాటు అవుతుంది.

## పంచాయతీల చట్టం

### సవరణకు ప్రభుత్వ యోచన

ముద్రాసు, మే 16: పంచాయతీల చట్టమునకు కొన్ని సవరణలు చేయుట అవసరమని ముఖ్యమంత్రి ఇవ్వాళ అన్నారు.

ఈ విషయంలో మీ అందరి అభిప్రాయ మేమిటని ముఖ్యమంత్రి పత్రికా ప్రతినిధులను అడిగగా అందరూ ఏకగ్రీవంగా సవరణలు అవసరమే అభిప్రాయం ఇచ్చారు. దానిమీద పంచాయతీ చట్టమును సవరించుట అవసరమే నని ముఖ్యమంత్రి అన్నారు.

## రాష్ట్రంలో ధాన్య సేకరణ పెరుగుదల

ముద్రాసు, మే 16: ముద్రాసు రాష్ట్రంలో మే 10 వ తేదీతో అంతమైన వారంలో ధాన్య సేకరణ అంతకు క్రితంవారం కంటే 1825 టన్నులు పెరిగింది. ఈ వారమున మొత్తం మీద 14347 టన్నులు లభించాయి. జిల్లా వారీగా సేకరణ యీ రీతిగా జరిగింది తూ॥ గోదావరి 1091 (966) గుంటూరు 967 (1480) కృష్ణ 1859 (1970) మధుర 216 (117) మలబారు 204 (251) నెల్లూరు 357 (587) తంజావూరు 2154 (2554) పశ్చిమ గోదావరి 7576 (4184) (పాతవిగా అంకెలు సవరించిన వారంలో సేకరణ అయినవి.)

రాష్ట్రం మొత్తంమీద పైవారంలో 454191 టన్నుల బియ్యం నిలవ ఉండింది. అంతకు ముందు వారంలో 452271 టన్నుల నిలవ కొన్నిటి పగిలిన నిలవ మొత్తం 81183 టన్నుల నుండి 85887 వరకు పెరిగింది. నగరంలో 15 వ తేదీని 16080 టన్నుల బియ్యం 88 రోజులకు సరిపోగల పరుపు యున్నది.

### చైనానుండి మైలో

ముద్రాసు, మే 16 యూస్ యస్ సెడాన్ అనే స్టీమరు చైనా నుండి 10188 టన్నుల మైలోతో మే 15 వ తేదీ ముద్రాసు రేవుకు వచ్చింది. అందులో 6188 టన్నుల ముద్రాసుకు 4000 టన్నుల మైలో మధురకు పోయేటందుకు కేటాయించబడినది.

## గోధుమ ధరలు

క్రొత్త గోధుమల ధరను తగ్గించాలని ఈ ప్రభుత్వం ఇండియా ప్రభుత్వాన్ని వత్తిడి చేసిందా?

ప: చెప్పుకోవలసినదేమీ లేదు. బారీకి పుర్రెకు అర్థిక చిక్కులు వారికి పుట్టాయి గోధుమలకు జాలు ఎక్కువ ధరభాగ్యాన్నివస్తోంది. ధర తగ్గించటానికి ప్రయత్నిస్తాం గోధుమను మీద కంట్రోలు తీసి వేయటానికి వీలు లేదు అది ప్రభుత్వ సబ్సిడీ ఇచ్చి అమ్ముతున్నది వస్తువు.

గోధుమ తినటం మొదలైన తిండి జాతి రాష్ట్రప్రజలు ఆరోగ్యం జాగ్రత్త కలవారలుగా తృప్తిగా తిన్నారు ఎక్కువ జాలా గోధుమ బాజరా ఎక్కువ అవుటకు వత్తిడిలు ప్రజారంగ చేయాలని ముఖ్యమంత్రి అన్నారు.

## చేనేత పరిశ్రమకు సహాయం

### పరిశీలనకు ప్రత్యేక కమిటీ నియామకం

ముద్రాసు, మే 16: చేనేత పారిశ్రామికుల ఇబ్బందులను పరిశీలించి సహాయకర్యములగూర్చి సలహా ఇచ్చేందుకు మొత్తంప్రభుత్వం ఒక ఉపసంఘమును నియామించిందని ముఖ్యమంత్రి ఇవ్వాళ పత్రికావిలేకరులకు గోష్ఠిలో చెప్పినారు. ఈ ఉపసంఘంలో మంత్రులు శ్రీ యు. కృష్ణారావు, శ్రీ కె. సుబ్రహ్మణ్యం, శ్రీ ప్రకాశంపంతులు ఎం. ఎల్. ఎ. ఎ. సుబ్బారావు పంతుల రిజిస్ట్రారు మరియు కలెక్టరు కంట్రోలు వస్త్రపుల డైరెక్టరు సభ్యులుగా ఉంటారని ముఖ్యమంత్రి తెలియజేశారు. ఈ కమిటీ జూను 29 వ తేదీ సమావేశమౌతుంది.

## సుప్రీముకోర్టు డిప్యూటీ రిజిస్ట్రారు

ముద్రాసు మే 16: ముద్రాసు హైకోర్టు రిజిస్ట్రారు శ్రీ ఎస్. శ్రీనివాసయ్యగారు జూను 1 నుండి సుప్రీముకోర్టు డిప్యూటీ రిజిస్ట్రారుగా నియమింపబడ్డారు. అందువలన ముద్రాసు హైకోర్టులో మూడుగా నుండే శ్రీ ఆర్. జయరామయ్యగారు కార్యాలయ రిజిస్ట్రారుగారు శ్రీ కె. కృష్ణస్వామిగారు డిప్యూటీరిజిస్ట్రారు మాత్రమే గారు, శ్రీ ఎస్. వి. కె. శ్రీనివాసాయంగారు అసిస్టెంటులో కొనసాగి కార్యాలయ డిప్యూటీ రిజిస్ట్రారుగారు శ్రీ వి. టి. కందిస్వామిగారు అసిస్టెంటుల్ రెఫరీగను వ్యవహరిస్తారు.

## దక్షిణ రైల్వే ఆంధ్ర కళామండలి

ముద్రాసు, మే 16: దక్షిణ రైల్వే ఆంధ్ర కళామండలి సమా వేశమై శ్రీ ఎ. వేణుగోపాలరెడ్డిని అధ్యక్షుడుగను శ్రీ టి. రామచంద్రరావును కార్యదర్శిగను శ్రీ కె. వేంకటేశ్వర్లును ట్రెజరరుగను ఆర్. శ్రీశైలంను ఆడిటర్‌గను, వి. సెందిలయ్యను, యం. రాధాకృష్ణమూర్తి పరోపకార్యదర్శులుగను జి. వేణుగోపాల్, టి. లక్ష్మణరావు రైల్వేయిన్స్‌గను ఎన్నుకున్నారు.

ముద్రాసు, మే 17: కామ్సోమోలు యూనియన్ మాగాణుగోడు మెరీనాలో ఎల్ చ్యూంగ్ యం దు మే 18 నుండి ఒక పబ్లిక్ మీటింగు ఏర్పాటు అవుతుంది.

## ప్రజాపార్టీశాసనసభ్యుల రాజీనామా

### వార్త నిజం కాదని ప్రకాశంగారి ప్రకటన

ముద్రాసు, మే 16: యునైటెడ్ డెమోక్రాటిక్ పార్టీ సాయకులు శ్రీ టి. ప్రకాశంపంతులుగారు యీ క్రింది ప్రకటన గావించారు:

"కడపజిల్లా మదనపల్లి ప్రజాపార్టీ నుండి కొందరు ఆంధ్ర శాసనసభ్యులు యేదో రాజీనామా యిచ్చినట్లు ఒక వార్త మీ పత్రికలో ప్రచురించి బుద్ధి సంగతి నా దృష్టికి తేబడింది ఆ వార్త నిజం కాదు. ఈ రీతిగా శ్రీ యం. పి. పార్టీ నుండి రాజీనామా యిచ్చినట్లు తెలుపబడుచున్న శ్రీ వల్లపాటి వెంకటేశ్వరులు శ్రీ యం. హరిశ్చంద్ర ప్రసాదు శ్రీ పి. యస్. ఆర్. వి. రంగారావు యం. యల్. సి. లు శ్రీ యం. పి. లెజిస్లేచరు పార్టీలో యిదివరకెప్పుడూ సభ్యులుగా చేర్చబడియుండలేదు అందువలన వారు పార్టీ నుండి రాజీనామా యిచ్చారని తెలుపబడిన శ్రీ యం. రాజేశ్వరరావు గారు ప్రస్తుతం పార్టీ నుండి రాజీనామా యిచ్చినట్లు తెలుపబడుచున్నది. శ్రీ యం. రాజేశ్వరరావు గారు పార్టీలో ఒకరుగా సభ్యులుగా ఉన్నారు. పార్టీ సభ్యత్వానికి రాజీనామా యిచ్చలేదు ఆయన పార్టీలో యింకా సభ్యుడుగానే ఉంటున్నాడు. ప్రజాపార్టీని చీలదీయాలనే ప్రయత్నంలో శ్రద్ధగల వారు కొందరు ఆయన యీ పార్టీకి రాజీనామా యిచ్చేటట్లు బోధించారు అయితే ఆ రాజీనామా లేఖ యీ కార్యాలయం అందక పోయినందువలన పార్టీ సభ్యుడుగా ఉండుటకే నిశ్చయించియున్నట్లు శ్రీ విశ్వనాథం గారికి తెలియజేశారు.

## సివిల్ ఉద్యోగుల మహాసభ

ముద్రాసు, మే 16: ముద్రాసు జనరల్ సెక్రటేరియేట్ ప్రభుత్వోద్యోగుల 80 వ వార్షిక మహాసభ ఈ నెల 24న తేదీన కర్నూలులో జరుగుతుంది. కర్నూలు జిల్లా కలెక్టరు శ్రీ పి. వి. మూర్తిరావు గారు సభకు ప్రారంభిస్తారు కోయంబత్తూరు సెంట్రల్ అధ్యక్షులు శ్రీ ఆర్. మాణిక్యస్వామి సభకు అధ్యక్షులు వహిస్తారు.

## కొండిలోపు ఆంధ్రభారతి హరిజన సంఘం

ఈ నెల 16 వ తేదీన కొండిలోపు గ్రామం జనతీయమాన్య జీవాలయాపరగణలో ఆంధ్రభారతి హరిజన సంఘం సర్వసభ్య సమా వేశం నిష్పక్షపాతయ్యగారి అధ్యక్షతన క్రింద జరిగింది. 60 మంది సభ్యులు హాజరై ప్రధాన కార్యదర్శిగా గడ్డం బాలకొండయ్యగారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇ. వి.

## పటమటలో గాంధిసంఘ మహాసభలు

విజయవాడ, మే 16: మే 30, 31 తేదీలలో పటమటలో గాంధిసంఘం మహాసభలు జరుగనున్నవి. ఈ సభలకు అధ్యక్షులు వహించుటకు శ్రీ టి. వి. సుబ్బయ్యగారు అంగీకరించారు.

ఈ మహాసభలకు ఏర్పాట్లు చేయుటకు ఆంధ్రాంధ్ర అభ్యుదయ సంఘం ఏర్పడింది:

అధ్యక్షులు: శ్రీ కాట్రగడ్డ రఘురామయ్య, కార్యదర్శులు గోపరాజు రామచంద్రరావు, మరియు జాగేశ్వరరావు, కోశాధికారి: చెన్నుపాటి వేణుగోపాలరావు (స్వ. వి.)

## ఆంధ్ర రాష్ట్ర వైద్య మహాసభ

తెనాలి, మే 16: 18 వ ఆంధ్ర రాష్ట్ర వైద్య మహాసభ ఆంధ్ర నెల 30, 31 తేదీలలో తెనాలిలో జరుగును. డా॥ జి. వి. సుబ్బయ్యశాస్త్రి గారు సభాధ్యక్షులు వహించెదరు. ఆరోగ్య శాఖా మంత్రి గౌ॥ శ్రీ వి. వి. కృష్ణారావు గారు సభను ప్రారంభించెదరు. డా॥ గౌ॥ యం. వి. కృష్ణారావు గారు, డా॥ శ్రీ యు. కృష్ణారావు గారు పయింటివిక్ మెడికల్ ఎక్జిబిషన్ ప్రారంభించెదరు.

## శైవ మహాపీఠవర్ధంత్యుత్సవం

శ్రీ శైవమహాపీఠము యొక్క 61 వ వర్ధంత్యుత్సవము యీ నెల 24, 25, 26 తేదీలలో తేనాలి రామలింగేశ్వర పేటలోని శ్రీ. శ్రీ. ముదిగొండ సుబ్రహ్మణ్యశర్మగారి స్వగృహంలో జరుగునని శ్రీ మ హేశ్వరుల రెల్లరూ యీ ఉత్సవములందు పాల్గొనవలసిని శైవ మహాపీఠం కార్యదర్శి శివశ్రీ బసవయ్యశాస్త్రిగారు కోరుచున్నారు. రుద్రాభిషేకములు, శివపూజ పంక్తి భోజన, ఉపన్యాసములు, మారిక భజనలు మొదలగు ఉత్సవకార్యక్రమంలో ముఖ్యాంశాలు

## ఆంధ్ర రాష్ట్ర బ్రాహ్మణ మహాసభ

ఆంధ్రరాష్ట్ర బ్రాహ్మణ మహాసభ సంబంధ బారీక సమా వేశం యీ నెల 25 వ తారీఖున హేలాపురిలో కూర్చుండి యేయబడ్డాయి ఆలయ ములో జరుగును తాజా కాంగ్రెసుల శ్రీనివాస జగన్నాథరావు బహుద్దేశగారు అధ్యక్షతన వహిస్తారు ఆ సభకు ముంది ప్రముఖులు ఉపన్యసిస్తారు.

## 'మద్యనిషేధ చటం రద్దు చేయాలి'

### ప్రముఖమంత్రికి కృషికార్లోక్ పార్టీ సభ్యుల వినతి

ముద్రాసు, మే 17: ముద్రాసు అసెంబ్లీలోని కృషికార్ లోక్ పార్టీ సభ్యుల ప్రతినిధివర్గం నిన్న సాయంకాలం 5 గంటలకు ప్రముఖమంత్రి శ్రీ సి. రాజగోపాలాచారిగారిని కలుసుకొని కరంట్‌బిల్లు, మద్యనిషేధము, భూమిపంపకాలు తదితర ప్రధాన సమస్యలపై ఒక వినతిపత్రమర్పించారు అసెంబ్లీసభ్యుడు శ్రీ గోతు లక్ష్మన్న గారి నాయకత్వంక్రింద ఉన్న ఈ ప్రతినిధివర్గంలో శ్రీయుతులు వి. తిమ్మారెడ్డి, ఎస్. వి. రామారావు వి. రామకృష్ణగారలు ఉన్నారు

ప్రముఖమంత్రి శ్రీ రాజగోపాలాచారి గారు ప్రతినిధివర్గంవారు చెప్పిన దానిని శ్రద్ధగానూ విని ఆయా విషయాలలో తగినజర్యలు జరుపుకుంటుందని హామీ ఇచ్చారు.

కృషికార్ లోక్ పార్టీ ఇటీవల ముదరాసులో సమా వేశమై చేసిన తీర్మానాలకు అనుగుణంగా ప్రతినిధివర్గంవారు నిన్న సమర్పించిన వినతిపత్రంలో యిలా ఉన్నది:— "మద్యపాన నిషేధమైనా మద్యనిషేధం అమలుపరచబడినదో అలక్ష్యాలు సెరవరలేదు పైగా ప్రభుత్వ ఆదాయం తగ్గినది. మద్యనిషేధం అమలుపరచేశాఖలో అవినీతి పెరిగింది. ఈ పరిస్థితి నంతటిని పరిశీలించి, మద్యనిషేధచట్టం రద్దు చేయడానికి లేదా సవరణ చేయడానికి తగిన సూచనలు చేసి నిమిత్తం నిపుణులసంఘం ఒకటి నియమించడం అవశ్యకం ఈలోగా తీవ్రతరం తీయడానికి కల్లుగీత పనివారికి అనుమతి ఇవ్వాలి.

"ఆహార ధాన్యాల కంట్రోలు విషయంలో ఇప్పటి విధానానికి మారుగా ఉత్పత్తి అనుగుణంగా తక్కువకానీ ఎక్కువకానీ సేకరించి లేదా విధానము అనుసరించడం అవసరం. ఉత్పత్తిదారులు అవసరాలకు కొంత మొత్తం విడిచిపెట్టుకూ ప్రాంతీయ పద్ధతిపై యథేచ్ఛగా క్రయ విక్రయాలు జరగడానికి అనుమతించాలి.

వ్యవసాయ ఉత్పత్తి పెంచడానికి జనసామాన్యకు తగిన ధరలు నిర్ణయించడానికి, వ్యవసాయ కార్మికులకు సరిపడైన వేతనాలు ఏర్పరచడానికి వ్యవసాయ ధరలు, వేతనాల సంఘం నియమించాలి. మనుగడైన ఇబ్బందులేకుండా ధూళ్యాయులు అక్రమంగా కొనుగోలులను తొలగించడానికి విధించే నిమిత్తం భూమి సంస్కరణలు, కనీస వేతనాల బిల్లులు ప్రవేశపెట్టడం రక్షణ కల్పించడానికి అవసరమైన సర్యలు జరపడమే ఆలస్యపరచ ప్రభుత్వం ఇంకా జ్యాధీనపరచుకోకుండా ఉన్న జమీందారీ వ్యవసాయదారులకు ఇబ్బందులు కలుగుతున్నవి. ప్రభుత్వం వెంటనే అట్టి జమీందారుల స్వాధీనపరచుకుని, జమీందారులు అక్రమంగా గ్రామాలకు తెచ్చిన భూములను, బోరు బోరులను, చెరువులను ఇతర భూములను అక్రమించుకున్న నిరుపేదలకు పంచి పెట్టి పరిశీలించి, భూములేని పేద వారికి పాటిని పంచిపెట్టాలి. ధాన్యం యావరంగా చెల్లింపే శిస్తులను కొన్నట్లు యావరంగా మార్కెటింగులో ఉన్న వ్యత్యాసాలను తొలగించే నిమిత్తం పరిధిగ గ్రామాలలోని కొన్నట్లు శిస్తులలో మినహాయింపు ధాన్యం యావరంగా చెల్లించే శిస్తులను పరిగణించడ మా విధి శిస్తు నిర్ణయ మేమ మట్టిన్ని మా చ్చ చే యా లి

మద్యపానపరిషత్తైన కాయులనీమలోను ఇతర ప్రాంతాలలోను, మద్యపానాలను తిమపడ్డ ముఠాలను తీసుకున్న వైద్యులను పాల్గొని వారి అస్తులు చేజిక్కించుకుంటున్నారు. ఇటువు ప్రాంతాలలో ముఠాలను మరుగుపుచ్చుట నిలుపు చేస్తు ప్రభుత్వం మారిటోరియం ప్రకటించాలి.

కల్యాణ కాంట్రాక్టులకు కూడా పాలిస్టర్ కాంట్రాక్టులను కల్పించిన పాలకాలన్నిటిని కల్పించి, వారికి తగిన పారితోషికం కల్పించడానికి ప్రభుత్వం తోడ్పడాలని

ఆదేశిత పరిపాలన, కొండప్రాంతాలలోని జారిజనులు, పల్లెవారి సమస్యలు మొదలైన విషయాలు పరిష్కారానికి నిర్మాణాత్మకమైన పరిశీలన ఏర్పరచడానికి వ్యవసాయ ధరలు, వేతనాల సంఘం నియమించాలి. మనుగడైన ఇబ్బందులు లేకుండా ధూళ్యాయులు అక్రమంగా కొనుగోలులను తొలగించడానికి విధించే నిమిత్తం భూమి సంస్కరణలు, కనీస వేతనాల బిల్లులు ప్రవేశపెట్టడం రక్షణ కల్పించడానికి అవసరమైన సర్యలు జరపడమే ఆలస్యపరచ ప్రభుత్వం ఇంకా జ్యాధీనపరచుకోకుండా ఉన్న జమీందారీ వ్యవసాయదారులకు ఇబ్బందులు కలుగుతున్నవి. ప్రభుత్వం వెంటనే అట్టి జమీందారుల స్వాధీనపరచుకుని, జమీందారులు అక్రమంగా గ్రామాలకు తెచ్చిన భూములను, బోరు బోరులను, చెరువులను ఇతర భూములను అక్రమించుకున్న నిరుపేదలకు పంచి పెట్టి పరిశీలించి, భూములేని పేద వారికి పాటిని పంచిపెట్టాలి. ధాన్యం యావరంగా చెల్లింపే శిస్తులను కొన్నట్లు యావరంగా మార్కెటింగులో ఉన్న వ్యత్యాసాలను తొలగించే నిమిత్తం పరిధిగ గ్రామాలలోని కొన్నట్లు శిస్తులలో మినహాయింపు ధాన్యం యావరంగా చెల్లించే శిస్తులను పరిగణించడ మా విధి శిస్తు నిర్ణయ మేమ మట్టిన్ని మా చ్చ చే యా లి

మద్యపానపరిషత్తైన కాయులనీమలోను ఇతర ప్రాంతాలలోను, మద్యపానాలను తిమపడ్డ ముఠాలను తీసుకున్న వైద్యులను పాల్గొని వారి అస్తులు చేజిక్కించుకుంటున్నారు. ఇటువు ప్రాంతాలలో ముఠాలను మరుగుపుచ్చుట నిలుపు చేస్తు ప్రభుత్వం మారిటోరియం ప్రకటించాలి.

## ఉస్మానియా విశ్వవిద్యాలయం

### కేంద్రప్రభుత్వ నిర్ణయంపై సంస్థానఉద్యోగి వివరణ

హైదరాబాదు, మే 16: భారత ప్రభుత్వం ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని హిందీ విశ్వవిద్యాలయంగా చేయాలని నిర్ణయించడంపైన ముఖ్యకారణాలు ఒకటి ఆంధ్రవిద్యాలయంలో ఉర్దూద్వారా బోధన జరగటమేనని రాష్ట్రప్రభుత్వోద్యోగి ఒకరు తెలుపుతూ ఉర్దూనుండి హిందీకి బోధనమాధ్యమాన్ని మార్చటం సులభమని కేంద్ర ప్రభుత్వం భావిస్తున్నదని అయన అన్నారు.

"హిందీ విశ్వవిద్యాలయంవల్ల దక్షిణాది ప్రజలకు హిందీపాండిత్యం ఎక్కువయితే కొంత ఉన్నతి హిందీ విశ్వవిద్యాలయం ఉన్నందున మాత్రం ప్రాంతీయ భాషలకు నష్టంకలగదు. అంతేకాక ఇదివరకు దక్షిణాది ప్రాంతాలవారు సాంస్కృతిక సంబంధాలకు తోడ్పడుతుంది" అని ఆ ఉద్యోగి వివరించారు.

## హైద్రాబాద్ నగరంలో గృహనిర్మాణం

### 1 కోటి వ్యయానికి నిర్ణయం

హైదరాబాద్, మే 16: హైదరాబాద్ నగరంలో ఇళ్లకొరకు తగ్గించే నిమిత్తం కోటియాభయాల ఖర్చుతో ఇళ్లను కట్టబూనికి హైదరాబాద్ ప్రభుత్వం నిశ్చయించింది. నిజాం ఇంప్రూవ్‌మెంట్ ట్రస్టుద్వారా ఇళ్లను అమ్ముటంవల్లనూ, స్థలాలను అమ్ముటంవల్లనూ ఈ డబ్బు వచ్చింది.

స్థ

ఉ చి త ము

మీ పిరికివేళలో కొదిగా క్రమరీసు వుంటే మీరు ఒక 17 జ్యుయల్సు గల రోల్డ్‌గోల్డ్ చేతిగడియారము (శ్రీ సం. లు గ్యారంటీ ఇవ్వబడినది) పూర్తిగా

ఉ చి త ం గా

పొందగలరు, వివరాలకు మాకు వ్రాయండి:

విజయరాజు వాచ్ కంపెనీ,
89, ప్రిన్సెస్ వీధి,
పోస్టుబాక్సు 2357, బొంబాయి 2.
మంచి జీతం, కమీషను మీద ఇండియాఅంతటా ఏజంట్లు కావాలి.

ప్ర క ట న

ఉండి (పశ్చిమగోదావరిజిల్లా)లో మా ఆంధ్ర దైనిక, సచిత్రవార, భారతి మాసపత్రికలను వారి స్వంతి బాధ్యతపై విక్రయించుటకు శ్రీమతి Ch. సూర్యావతిగారిస్థానే శ్రీ Ch. శ్రీరామమూర్తిగారిని 18-5-1952 నుండి నియమించడమైనది.

మేనేజరు, ఆంధ్రపత్రిక.

ఈ బొగ్గిసైన "పైన్ సైకిల్"-ను మీ ఆర్డర్లు పంపండి. ఇది ఉత్తమమైనది. కొత్తది. దరలు రు. 25/-లు నుండి రు 15 లకు తగ్గించబడినవి. రైలుచార్జి సమారు 1/8/- వెంటనే ఆర్డరిచ్చి మీ దగ్గిరి రైల్వేస్టేషనువ్రాయండి

Midland Trading Co. Ltd.,
P. Box 16605, Calcutta-4.



నేడు మీరు మెక్లీన్‌తో పళ్లు తోముకున్నారా?

"నా పండ్లు ముక్కి ఆరోగ్యవంత మైనవని యాదంత వైద్యుడు చెప్పెను మీ మెక్లీన్ పళ్లుగుడి పానికి ఇదే ప్రబల తర్కనం."

మీటూత్ బ్రష్ మీద మెక్లీన్స్ పెరాక్సైడ్ టూత్‌పేస్టును కొంచెం వేసుకుని పళ్లతోముకొండి — అటుపైన మీనోరు అత్యద్భుతంగా మీంత పరిమళవంతంగా ఉండుటయేగాదండి. దంతక్షయానికి మూలకారణమైన నోటిలోని క్రమాదకరమైన ఆమ్లాలను మెక్లీన్స్ పెరాక్సైడ్ టూత్‌పేస్టు వెంటనే నిరివేసి, ఆనహ్యకరమైన మరకలను తొలగించి, పళ్లను శుభ్రపరచడంతోపాటు మీనోటిని పరిమళభరిత మొనర్చుతుంది.

సోటి ఆరోగ్యం, తెల్లని ఆకర్షణీయమైన దంతాల నిమిత్తం నిత్యం-రోజుకు రెండుసార్లు-మెక్లీన్స్ పెరాక్సైడ్ టూత్‌పేస్టును ఉపయోగించండి. దీని పరిమళానికు హామీకలదు.

నేడే మెక్లీన్స్‌ను కొనండి!

MTY-6 TEL

ఇప్పుడు పెద్ద సైజులోనూ, మరిన్నీ అధిక లాభకరమైన భారీసైజులోనూ దొరుకుచున్నది.

వ్యాపార వివరాలకు: జె.ఎల్. మోరిసన్, సన్ అండ్ కోన్స్ (ఇండియ) లిమిటెడ్. పో. బా. 3527, బొంబాయి 28; పో. బా. 887, కలకత్తా. పో. బా. 1370, మదరాసు.

దయ చేసి వస్తూఉండండి

మా సేవ మిక్కిల్లప్పుడూ లభిస్తుంది. అది లెటర్ ఆఫ్ క్రెడిట్ తెరవటమైనా, విదేశ మారకం గురించిన సమస్యైనా, కరెంటు అక్కౌంటు తెరవటంలాంటి స్వల్పవిషయమే అయినా మీవని మేము ఆదరణతో, శ్రద్ధాసక్తులతో నిర్వహించగలం. మాలో మీకు వ్యాపారపక్కీకన్న మిత్రత్వమే ఎక్కువగా అగుపిస్తుంది.

చెల్లించబడిన మూలధనం రు. 2 కోట్లు
రిజర్వు నిధి రు. 67½ లక్షలు

యునైటెడ్ కమర్షియల్ బ్యాంకు లిమిటెడ్

మీ బ్యాంకు

AGP UC 5


## "భారతీయ భాషలకు ఏకైక లిపి కావాలి"

### నగరగోష్ఠిలో పట్టాభి సూచనలు

మద్రాసు, మే 12: హిందూదేశ భాషలన్నిటికి ఏకైకలిపి కావాలి అన్న విషయంపై 'కిన్నెర' కార్యాలయంలో గత సాయంకాలం ఒక సింపోజియమ్ ఏర్పాటుచేయబడింది ఈ సభకు డా॥ గిడుగు వెంకటసీతాపతి గారు అధ్యక్షత వహించారు.

"ఏక లిపి కావాలనే ఆందోళన యీ రోజుల్లో విరివిగా ప్రచారంలో ఉంది. కేంద్రప్రభుత్వం దాక్షిణాత్యులమీద హిందీభాషను గుద్దడానికి ప్రయత్నిస్తోంది. హిందీని మనం రాజభాషగా స్వీకరించగలం గాని, మాతృభాషగా అంగీకరించలేము. హిందీ ఇంగ్లీషు స్థానాన్ని ఆక్రమించలేదు. నాగరి లిపిలో హిందీని తీసుకొన్నట్లయితే టైపు రైటరుకు గాని, షార్టుహాండుకు గాని సులభంగా ఉపయోగించుకొనే అవకాశం లేదు. ఇప్పుడు రోమన్ లిపిని అనుసరించడానికి అనూచానంగా వస్తున్న మన లిపి మార్పులనివస్తుందనే సంకుచితభావంతప్ప మరి అభ్యంతరం ఏమాత్రం లేదు. ఏ లిపి అనుసరించడం జరిగినా సంస్కరణమాత్రం జరగాలన్నది అందరికిగల విషయమే." అని సభను ప్రారంభిస్తూ శ్రీ పండిరి మల్లికార్జున రావుగారన్నారు.

డా. గిడుగు సీతాపతిగారు మాట్లాడుతూ, "ప్రధానమైంది మానవుని భావం. దానిని వ్యక్తపరిచే గుర్తు భాష. ఆ గుర్తుకు గుర్తులిపి. అదే మనం తిరగి యిదా పడవలసిన విషయం. కొంతకాలమైనా అలవాటు పడినదాన్ని మార్చుకోవడం కష్టంగా ఉంటుంది. నా కధికారమిస్తే ప్రపంచంలో ఉండే భాషలన్నింటికీ ఒకే లిపి కావాలంటాను. ప్రతిభాషాలిపిలోనూ లోపాలున్నాయి. కాని ఫోనెటిక్ లిపిద్వారా అన్ని భాషలను సులభంగా వ్రాయవచ్చు. ఈ లిపికి ఒక టైపు రైటరుకూడా తయారైంది. రోమను లిపిలో ఉన్న లోపాలుకూడా ఈ లిపిలో లేవు." అన్నారు.

డా. టి. కుప్పుస్వామి గారు మాట్లాడుతూ "అభ్యాసం బాగా రావలసివస్తే ఒక క్రమంవుండాలి. నేను కన్నడ లిపి సంస్కరణకు చాలా ప్రయత్నించేశాను. మనదేశంలో ఎప్పుడూ కూడా నూటికి నూరుమంది విద్యావంతులుగా లేరు. దీనికి అనేక కారణాలున్నాయి. లిపిలో ఉన్న కష్టాలు ప్రధాన కారణం. మన లిపిలో అకారం, ఇకారం, ఉకారం దీర్ఘాలకు వేరు వేరు చిహ్నాలున్నాయి. నేను కన్నడ లిపిలో దీర్ఘాలన్నింటికీ ఒకే గుర్తు పెట్టుకొంటే సులభంగా ఉంటుందన్నాను.

"ఇండో రోమన్ లిపి, సకీన్, బాట్రిజ్ అనేవారు తయారుచేశారు. వారు తయారుచేసి వాటిలోకూడా కష్టాలున్నాయి. వాటిలో కొన్ని మార్పులు జరిగాయి. 30 గుర్తులతో ఇండో రోమన్ లిపి చిక్కుతుంది. మనం మనపేర్లను ఇండో రోమన్ లిపిలో వ్రాస్తున్నాము. ఇది మనకు క్రొత్తదికాదు, ఈ లిపిని తీసికొని వస్తే వయస్కులకు, యువకులకు చదువులో మంచి ఆసక్తి కల్పించడానికి వీలుంటుంది." అన్నారు.

శ్రీ బి. వి. కృష్ణారావు గారు మాట్లాడుతూ, "మనకు కొన్ని సమస్యలు ఉన్నాయి, ఒకే లిపి మనకు ఏర్పడితే మంచిదంటున్నారు. కాని ఏ కత్వం చాలా ప్రతిబంధకం. ప్రతి భాషలోను 40 సంజ్ఞలున్నాయి. ఈ మాత్రం నేర్చుకోలేనివారు భాషనం లేనూ నేర్చుకోలేరను కొంటాను. పాణిని మనకు కొన్ని విషయాలను చెప్పాడు. మ, య, హ గుణింతాలు తెలుగులో కష్టం. వ్యాసుడు సరిగా పలుకవలసివస్తే 'వాయసుడు' అనవలసి వస్తుంది. తెలుగు లిపి అన్ని లిపులకంటే సులభంగా వ్రాయవచ్చు. ఈ లిపిలో ముఖ్యమైన మూడు మార్పులు మాత్రం చేసినట్లయితే తెలుగు లిపి ఇంకా వేగంగా చక్కగా వ్రాయవచ్చును," అన్నారు.

అనంతరం శ్రీ మోటూరి సత్యనారాయణగారు ఇలా చెప్పారు. "కొందరు ఫోనెటిక్ లిపి కావాలంటారు. ఈ లిపి అందరికి సాధ్యం కాదు. కొందరికి మాత్రమే సాధ్యం. భాష, లిపి, నేర్చుకోటంలో కొన్ని కష్టాలుంటాయి. ఉచ్చారణకి, లిపికి అలోచనకి సంబంధం లేదంటున్నారు. భాష, లిపి రెంటికి సమన్వయం యంత్రితో సృష్టించాలి. పూర్వం మనవారు ఈ భాషకు ఈ లిపి తయారు చేసినప్పుడు యంత్రి దృష్టి లేదు. హిందూదేశ భాషలలో వంటచక్కని ఉచ్చారణ ఏ అంగ్ల భాషలోనూ లేదని ఆంగ్ల మహాకవులే పొగిడారు. హిందూదేశ భాషలన్నిటకు ఉచ్చారణ ఒక్కటే. ఏకైక విధ్యక్రమం ఉన్న మన దేశంలో ఒకే లిపి ఉండడం అవసరమా లేదా అన్న విషయం వేరు. ఏకైక లిపి ఉండాలి అన్నప్పుడు రోమన్ లిపాకి? నాగరి లిపాకి? నాగరి లిపి కావాలంటే భాషదాస్యం కాదు.

నాగరిలిపి చాలాసులభమైంది. అందుల్లో మార్పులు గావడానికి గవర్నమెంటు ఎందుకు ఒప్పుకోవడం లేదంటే, ప్రజలలో ఇది భావదాస్యమని, ఉత్తరాదివారు దక్షిణాదివారిమీద హిందీని గుద్దుతున్నారని పొగలు బయలు దేరుతున్నాయి. కాబట్టి గవర్నమెంటు భయపడుతోంది. ఈ లిపి రెయుక్క ఉత్కృష్టతను అందరూ గ్రహించిన తరువాతి గవర్నమెంటు వారు వప్పుకుంటారు. హిందికి అప్పట్లో లిపిలేదు. దేశంఅంతా ఒకే రాజభాష కావాలన్న తరువాతనే హిందీకి లిపి వచ్చింది. నాగరిలిపి అనేది మనది అనుకోవాలి. హిందీ మరాటీ లిపులు సంస్కృతంలోనుంచి పుట్టినవి. ప్రింటింగులో నాగరి, రోమన్ లిపికంటే చాలా సులభంగా ఉపయోగించవచ్చు. ఒకపద్యం కాని, గద్యంకాని. ప్రింటు చెస్తే రోమన్‌కంటే, నాగరి తక్కువ ప్రదేశం ఆక్రమిస్తుంది. నాగరిలో ఎదేమూ బ్రా మో అజి చదువుతాము. రోమన్ లో చదివేది, వ్రాసేది వేరు. ఏది వేగంగా వ్రాయవీలౌతుందో అది మంచి లిపి అనే వాదంవుంది. ఉరుదు చాలా వేగంగా వ్రాయవచ్చు. కాని చదవడం కష్టం. చదవడంలో చాలా తప్పులు వస్తాయి.

"నేను కూడా రోమన్ లిపి వద్దనను. కాని ప్రజాసామాన్యానికి రోమన్ లిపి కంటే నాగరి లిపి కావాలంటాను. యంత్రసహాయం రోమను లిపిలో కంటే నాగరి లిపిలో ఎక్కువగా వస్తుందంటాను. దేశంలోని ఈ విభిన్న వాదాన్ని పోగట్టడానికి పెద్దలందరూ ఒక నిర్ణయానికి వచ్చి రాజ్యాంగంలో దీనికి ప్రత్యేక స్థానమిచ్చారు. దేశంలో వేరువేరు లిపుల కోసం భిన్నవాదంకంటే అందరూ ఫలానా లిపి కావాలని ఏకత్వానికి రావాలి."

## అనకాపల్లిలో 6 వేలరూ.ల వసూలు

### క్షామ బాధితుల సహాయార్థం సినిమానటుల కృషి

అనకాపల్లి, మే 14: సినిమానటులు యన్. టి. రామారావు జి. వరలక్ష్మి గారలు, యీ 9వ తేదీ యిచట కేవీ రాయలసీమ క్షామ నివారణనిధి సేకరణకు వచ్చారు. ఆర్యవైశ్య మహిళా మండలి సమక్షాన సభలో 116/-; సభలో జోలిపట్టుకొనివసూలు చేయగా 207, పంచదార ఫ్యాక్టరీలో 71-14-0 రామారావుగారిజోలివసూలు 340-8-0 వరలక్ష్మి వసూలు 369-11-9, టికెట్లు 112-14-0- 6వ తేదీ రాత్రి నాటకం ద్వారా వసూలు 4206/- యితర విరాళాలు 31-4-3 మొత్తం 5141/- వసూలైనది.

### నూజివీడులో 3 వేల వసూలు

నూజివీడు, మే 14: రాయలసీమ క్షామ బాధితుల సహాయార్థం యన్. టి. రామారావు, జి. వరలక్ష్మి గారలు, యీ 9వ తేదీన యిచట సీతాదేవి పిక్చర్ ప్యాలెస్‌లో "కరుణరోజులు" "దారివబోయే దానయ్య" నాటికలు ప్రదర్శించారు. ఈ ప్రదర్శనమునకు పట్టణ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి పరిమి శెట్టి వంకట నీలాచలం గారి నాయకత్వాన శ్రీయుతులు టి. కె. విశ్వనాథం- ఉరఫ్ కోశీమదల వంకటనారాయణ గారలు తదితర మిత్రులు 1167/-లున్నూ, ఆర్. యస్. యన్. నాయుకుడు అయ్యగారి పార్థసారథి గారి నాయకత్వాన శ్రీయుతులు పరిమి శెట్టి మన్మధరావు వలివేటి కోటేశ్వరరావు, బొబ్బిలి బాలకృష్ణ, కేతేపల్లి పురుషోత్తం గారలు తదితర మిత్రులు 1093/- లున్నూ హాలువద్ద టిక్కెట్ల అమ్మకంవల 580 రూ. లున్నూ మొత్తం 2956 రూ.లు ప్రేక్షకులవద్ద యాచనవల్ల జి. వరలక్ష్మి గారికి 128-11-6 యన్. టి. రామారావు 96-6-9 వేవీవీణ 21-8-0 అమాంబాపతు వసూళ్లు మొత్తం 3202-10-6 లు వసూలైనవి. బోతురెడ్డిపల్లి గ్రామస్థులు యన్. టి. రామారావు, వరలక్ష్మి గారలను తమగ్రామం పిలిపించుకొని 116/-లు యిచ్చారు. శ్రీనివాస పిక్చర్ ప్యాలెస్ అధిపతులు వ. సీతారామయ్యగారు ప్రదర్శనలకు తమహాలు ఉచితంగా యివ్వడమేగాక, రెండు సినిమా హాలుల తెరపున రెండు నూట పదిహార్లు యిచ్చారు. స్థానిక విశ్వబ్రాహ్మణులు జెజ్జంకి రాఘవాచార్యులు గారు భారతిమాత రజతవిగ్రహాన్ని రామారావుగారికి బహూకరించారు. (స్వ. వి.)

## మార్వారీ మండలి విరాళం

### రు 25000లు సహాయం

మద్రాసు, మే 16: కలకత్తాలోని మార్వారీ సహాయ మండలి రాయలసీమ క్షామ నివారణకు 25,000 రూపాయల విరాళం ఇచ్చినది.

ఈ సందర్భంలో నిన్న మద్రాసు వచ్చిన మార్వారీ సహాయ మండలి సభ్యులు శ్రీ ధరమ్ చంద్ పారంగి, శ్రీ కేదారనాథ్ మెహతా నేటిరాత్రి ఇక్కడి నుండి కడప, కర్నూలు జిల్లాలలో పర్యటనకు బయలుదేరుతున్నారు. వారిరువురు ఇది వరకే రాయలసీమ జిల్లాలలోని క్షామపరిస్థితులపై మద్రాసు గవర్నరు శ్రీ ప్రకాశగారితో చర్చించారు. అవసరమైతే రాయలసీమ క్షామనివారణకు మండలి మరికొంత సొమ్ము విరాళ మివ్వగలదని శ్రీధరమ్‌చంద్ పారంగి చెప్పారు. వారిరువురు మండలి సహాయ కార్యక్రమాలను గురించి ఆయా జిల్లాల అధికారులతో చర్చించ నున్నారు.

### భారత రెడ్‌క్రాస్ విరాళాలు

మదరాసు, మే 16: రాష్ట్రంలోని క్షామ ప్రాంతాల్లో పని చేస్తున్న సంచార వైద్యదళాల ఉపయోగార్థమై భారతదేశ రెడ్‌క్రాస్ సంఘపు మద్రాసుశాఖ దానంగా ఇచ్చిన వస్తువులను, ఒక సంచార వైద్యదళం ఖర్చుకిరద ఇచ్చిన విరాళం యీ 1,500లను ప్రభుత్వం కృతజ్ఞతతో స్వీకరించింది

## రాష్ట్ర ఐక్యక్షామ నివారణ నిధి

### ఇంతవరకూ 11 వేల రు.ల రొక్కం వసూలు

### విజయవాడ పట్టణంలో విరాళాల వివరాలు

విజయవాడ, మే 14: రాష్ట్ర ఐక్య క్షామనివారణసంఘ కార్యదర్శి శ్రీ. కృష్ణారావు గారిలా తెలుపుతున్నారు

ఈ రోజువరకు వచ్చిన మొత్తం. 11431-7-2 విరాళాలలో పట్టణ వచ్చిన విజయవాడ పట్టణంలో కుమారస్వామి గారి ద్వారా వసూలైన విరాళాల వివరాలు.

శ్రీయుతులు: సి. హెచ్. వంకటేశ్వరరావు రూ. 1, బి. రామలింగేశ్వరరావు 1, పి. కుమారస్వామి 5, ఎ. సీతారామయ్య 5, కోనేరు వికుంఠరావు 2, వి. పి. సి. యెచ్. వంకటేశ్వరరావు 2, సి. ఎచ్. కోటేశ్వరరావు 5, డి. శివంకృష్ణ 2, విజయవాడ మోటార్ వర్క్సు 1. కేసి నేని వెంకయ్య 5, సాలాది లక్ష్మయ్య 3, నూతక్కి బలరామయ్య 2, పట్టూరు హాపయ్య 25, కొడాలి వంకటరత్నం 20, వీరమాచనేని వంకటేశ్వరరావు 10, జ్యోతి మెడికల్ హాలువారు 10, అన్నె వంకటేశ్వరరావు 5, నూరపనేని హరియ్య 5, గిరి అండ్ కోవారు 10, కోనేరు వారాయణరావు 2, కోనేరు వంకటకృష్ణయ్య 10, మన్నె వెంకటసీతారామయ్య 100, కొట్టగడ్డ మధుసూదనరావుగారి కుమార్తె 2.

విజయవాడ టౌన్ ఐక్యక్షామ నివారణ కమిటీ శ్రీయుతులు వీరమాచనేని గోపాలరావుగారి ద్వారా సీ వెంకటేశ్వరరావు రూ. 10, బి. వెంకటరావు 2, ఎ. మాధవరావు 2. సుంకర రామకోటేశ్వరరావు 5, సెంట్రల్ ఖాదీస్టోర్సు 10, విజయవాడ కాత్ స్టోర్సువారు 5, కొల్లి వెంకటకృష్ణయ్య 10, విజయి రెసారెంటువారు 5, కోనేరు వెంకటకృష్ణయ్య 2, టి. సత్యనారాయణ 1, సేతాజి రెస్టారెంటు 5, కనకదుర్గానువ్వుల నూనె కంపెనీవారు 5, అంబికా కాఫీ అండ్ జనరల్ స్టోర్సు 3, యలమంచిలి సత్యన్నారాయణ గారు 10.

విజయవాడలో సూర్యారావు పేట వసూళ్ళు శ్రీయుతులు అమరపు లక్ష్మణ 1, సక్కిన రాములు 1, చాకటి అన్నయ్య 1, బొమ్మన సూరయ్య 1, బండి వీరాస్వామి 1. వంగపండు జోగివాయుడు 8, బంకపల్లి లక్ష్మణ 1, సంబూరు నాగేశ్వరరావు 2. తిరగల లింగారెడ్డి 1, మొతికి రామస్వామి 1, చీపురుపల్లి సింహాచలం 1: యమ్. సూర్యనారాయణ 2, బోను అప్పలస్వామి 8 అణాలు కొత్తపల్లి అప్పయ్య 8 అణాలు.

గొట్టాపు అప్పలస్వామిగారిద్వారా: శ్రీయుతులు అత్తిలూరి సీతారామయ్య 5, భుజంగ లక్ష్మీనారాయణ కంపెనీవారు 5, కె. యల్. వరశింహం 3, డిబేకి ఆటోమొబైల్సు 5, హాములు ఆటోస్టోర్సు 2, గొట్టాపు అప్పలస్వామి 5. గుంటుపల్లి సుబ్బారావు 2, టి. వి. కృష్ణమూర్తి 1, చోడవరపు వెంకటనారాయణ 1, గొరిపర్తి బసవయ్య 1, పీటాల కృష్ణ 1, అట్టూరి రామస్వామి 1, గుర్రాల రాఘవయ్య 1, పత్తాల రంగారావు 1, తుదరవల్లి ప్రసన్న వీరరాఘవయ్య 5, అత్తిలూరి రంగారావు 5, ఉప్పుడి చినవీరయ్య 1, బి. యల్ యల్ 1, యస్. చిన్నయ్య 1, యమ్. రామారావు 1, షేక్ అజాంసాహెబ్ 1, బోయపాటి- పెద బసవయ్యగార్లు 2, ఇండియన్ ఆటోస్టోర్సు 2.

చేబ్రోలులో క్షామనివారణ సంఘం వసూళ్ళు: శ్రీయుతులు డి. రమేష్ దత్తు 5, గారీశంకర్ విలాస్ 5, చిల్లర గావసూళ్ళు 14-14-0.

పరుచూరులో పి. యస్. ఆర్. అంజనేయులుగారిద్వారా క్షామనివారణకమిటి వసూళ్ళు 21-1-0, "పెరవలిపాలెం" గ్రామస్థులు క్షామనివారణ కమిటీద్వారా 110, మేపి పద్మయ్య చౌదరిగారిద్వారా "శివపురం" లో వసూలు చేసినది 40, వి. ఆర్. అన్నపూర్ణేశ్వరరావుగారిద్వారా విజయనగరం సిటి క్షామనివారణ కమిటి వసూళ్ళు చేసిన విరాళం 350, చివ్వూరు మన్నెపల్లిలో గ్రామక్షామ నివారణ కమిటి 40, విజయవాడలో కంతం సేనిటాన్యా హుండీలద్వారా వసూళ్ళు 12, "శివజిపుని చిక్కాల" బాలవిజ్ఞాన సమితి 7-11-0, పి. లక్ష్మీనారాయణ పాలకొల్లు 11, కోలీ సరసుండి సి. ఎచ్. యూకోబ్ 5, "కారంచేను" నుండి దస్సపాటి గోవిందమ్మగారి శేషయ్య 5, శ్రీమురళీ కృష్ణట్రాన్సపోర్టు లిమిటెడ్. బస్సు నెం 1020. కండక్టరు లక్ష్మణ డ్రైవరు దాసుల నూరన్న వసూలు చేసినది 14, శ్రీమురళీ కృష్ణట్రాన్సపోర్టు లిమిటెడ్ బస్సు నెం. 791. కండక్టరు, డ్రైవరు పిల్లి జానకిరామయ్య కొండేటి మాణిక్యంగార్లు వసూలు చేసింది 16.

మొత్తం ఈరోజువరకు 11431-7-2.

## దక్షిణార్కాడులో వస్త్రాభివృద్ధి

మదరాసు, మే 16. దక్షిణార్కాడు వస్త్రాభివృద్ధి స్కీముల ఫలితంగా యీ యేడు 9700 టన్నుల ఆహార ధాన్యాలు అదనంగా పండించగలమని అందినా వేయబడింది.

## గుంటూరు జూట్ మిల్లువారి సహాయం

### చిత్తూరు తాలూకాలో పశువుల మేత సరఫరా

చిత్తూరు, మే 18: చిత్తూరు తాలూకాలోని పిళ్ళారికుప్పం, వెంకటాపురం, గ్రామాలలో గంజి కేంద్రాలను స్థాపించి వెయ్యి మందికి ప్రతిరోజు గంజిపంపకం చేయుచున్న గుంటూరు శ్రీ బాజ్ రంగ్ జూటుమిల్లువారు కొవలసింతి పశుగ్రాసాన్ని తెప్పించి నిన్నటిదినం పై గ్రామములలో గడ్డి సరఫరా కేంద్రాలను (రెంటిని) నెలకొల్పి ప్రతిఒక కేంద్రంలోను వెయిపశువులకు గ్రాసాన్ని పంపకం చేస్తున్నారు. ఈ కేంద్రప్రారంభ కార్యక్రమము రాయలసీమ క్షామనివారణమిటి కార్యదర్శి, శ్రీ రాజశేఖరి రెడ్డిగారి యాజమాన్యమున జరిగినది. ఈ సందర్భమున ఉదయం పై గ్రామములలో రెడ్డిగారి అధ్యక్షతన జరిగిన బహిరంగసభలలో జిల్లాబోర్డు అధ్యక్షుడు శ్రీ ఎన్. పి. చంగల్రాయనాయుడు గారు గుంటూరు జూటుమిల్లువారు చేయు సేవను గొనియాడుచు, గడ్డి పంపక కేంద్రాలను తెరచి యిచ్చట గుమికూడిన పశువుల ఎదుట గడ్డిని పెడజల్లిరి.

తరువాతి, ఆర్. ఎస్. ఎస్. ప్రతినిధి శ్రీ రాజూరుగారు, శ్రీ సి. వి. శ్రీనివాసన్ గారున్ను జూటుమిల్లువారి సేవను ప్రశంసించారు.

పిమ్మట, చిత్తూరు ప్రజాసేవా సంఘాధ్యక్షుడు శ్రీ జి. రామమూర్తిగారు మాట్లాడుచు, క్షామపీడిత ప్రాంతాలలోని ప్రజలు, పరస్పరం సహకరించుకుంటూ కష్టాలను గడచి గట్టెక్కాలని హితవు చెప్పారు. కడపట జూటుమిల్లు ప్రతినిధి శ్రీ కె. సుబ్రహ్మణ్యంగారు అందరికి వందనము లర్పించిరి.

### చిత్తూరుజిల్లాలో సంచార వైద్యదళం కృషి

చిత్తూరు, మే 15: మదరాస్ విద్యార్థుల సంస్థకు చెందిన సంచార వైద్యదళంవారు 15 దినములు గా చిత్తూరు జిల్లా పుత్తూరు, వాయిల్ పాడు తాలూకాలలో సంచారంచేసి పరి అయిన ఆహారం దొరకనందువలన, తిదితిర కొరడాలవల్లనున్ను కలరా, మశూచి మొదలగు సాంక్రామిక వ్యాధులకు గురియై కష్టపడుచుండు బీద ప్రజానీకానికి వైద్యసహాయం చేయుచున్నారు. (స్వ. వి.)

### పొరంగాబాదులో సహాయక సంఘ స్థాపన

పొరంగాబాదు, మే 15: స్థానిక అధికార, అనధికార ప్రముఖులు ఇవాళ ఇక్కడ కలెక్టరాఫీసులో సమావేశమై, రాయలసీమలోని క్షామ బాధితులకై కనీసం 5 వేల రూపాయలైనా వసూలుచేసి పంపడానికి నిశ్చయించారు. ఇందునిమిత్తమై సేతుమాధవ రావుగారి అధ్యక్షతన ఒక సంఘాన్ని కూడా ఏర్పాటు చేశారు.

కష్టాలలో ఉన్న పొరుగు రాష్ట్రపు సోదర జనానికి అడుకొనుటకై నగదు రూపంగానూ, వస్తురూపంగానూ ఎవరి శక్త్యానుసారం వారు ఉదార మయిన విరాళా లివ్వవలసిందిగా కలెక్టరు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

### ఉరవకొండ నీటి సమస్య

మద్రాసు, మే 15: ఉరవకొండ నీటిసమస్య గురించి అవూరి పంచాయతీబోర్డు ప్రెసిడెంటు సందా నారాయణప్పగారు మొన్న స్థానిక సంస్థల మంత్రిగారిని కలుసుకొని ఒక మెమొరాండం సమర్పించారు. వెంటనే తగుచర్య తీసుకొంటామని మంత్రిగారు వాగ్దానం చేశారని నారాయణప్ప గారు వ్రాశారు.

## కమ్యూనిస్టు చైనా జపాను సంబంధాలు

టోకియో, మే 15: కమ్యూనిస్టు చైనాలో సాధ్యమైనంత త్వరలోనే తత్సంబంధాలు నెలకొల్పుకోవాలని తాను చూస్తున్నానని, కాని కమ్యూనిస్టులు ఈ విషయంపై ఏమాత్రం ప్రభుత్వానికి ఎట్టి ప్రతిపాదనగాని చేసివుండలేదని, జపాను ప్రధానమంత్రి యోషిడా పార్లమెంటులో ఈ వేళ ప్రకటించారు.


తల్లిపాలు మాన్పించే సమయంలో బిడ్డపట్ల జాగ్రత్త!



చిన్నవయస్సులో మీబిడ్డ పొందే జాగ్రత్తమీదనే అతని పూర్ణ ఆరోగ్యము ఆధారపడి వుంటుంది. భయంకరమైన లివర్ వ్యాధి ఆ చిన్న వయస్సులోనే అరంభ మవవచ్చును. వ్యాధిని వెంటనే పోల్చి సరియైన చికిత్స చేసినచో వరవాలేదు, గాని అశ్రద్ధ చేసినచో దీర్ఘకాలం వేదన, జబ్బుతో బాధ అనుభవించవలసి వస్తుంది.

జమ్మివారి లివర్‌క్యూర్ వంటబిడ్డలపాలిట శ్రీరామరక్ష. ప్రతి సంవత్సరం ఉమందు వేలాది పసిపాపలను వ్యాధినుంచి కాపాడి ఆరోగ్యవంతులుగ మన్నున్నది.

జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్స్
మైలాపూరు, మద్రాసు-4

జమ్మి లివర్‌క్యూర్ మాత్రలు

బ్రాంచి: ఓరుగంటివారి వీధి, విజయనగరం.

SISTA'S—J—270—TEL



DX 390




డన్‌లప్ లేటెక్సుచే దృఢపరచబడిన దారములతో తయారైన ట్రక్కు & బస్సు టైర్లు



బట్టలను కాపాడుడు




బట్టలు నేడు చాలా విలువైనవి. కావున, 501 సబ్బులో వాటిని జాగ్రత్తగా ఉతికితే అవి చాలా కాలము మన్నును. ఈ సబ్బులు ఎక్కువ కాలం మన్నుటయే గాక వీటితో బట్టలు ఎక్కువ తెలుపుగావస్తాయి. అందుచే ఈ సబ్బులను వారుడు చాలా పొదుపైన వద్దతి. అన్నిరోజుల తగ్గింపువరలకే దొరకును.

A TATA PRODUCT

501 సబ్బులవల్ల

★ ఖర్చు తగ్గును
★ బట్టలు కాపాడబడును
★ శ్రమ తగ్గును

మీ అభిమాన పాత్రమగు 501 వారు సబ్బు నగము పైజులోకూడ నగము ధరలకే దొరకును.

ది టాటా ఆయిల్ మిల్స్ కం. లి॥



జెక్‌స్లోకియాలో ప్రఖ్యాతిగాంచిన 'స్కోడా' కంపెనీవారిచే తయారుచేయబడిన ట్రాక్టర్లు, డీజిలుయింజన్లు



26 హార్సుపవర్ "జెతర్" ట్రాక్టరు

డీజిలు ఆయిలుతో పనిచేయును. బొంబాయి ప్రభుత్వమువారితో ప్రత్యేక సర్టిఫికెట్టు పొందినది. అన్ని రాష్ట్రములలో ప్రసిద్ధిచెందినది. దినిపైజు గల అన్ని ట్రాక్టరులకంటె ఖర్చుతక్కువలో ఎక్కువ పనిచేయును. ధర తక్కువ. నవీనపద్ధతులతో తయారు చేయబడినది.

విడిభాగములు, సర్వీస్ ఎల్లప్పుడు లభించును. ట్రాక్టర్లకు పనికివచ్చు అన్ని వ్యవసాయ పనిముట్లున్నూ, డ్రైలర్లు దొరకును. ఒకసారి మా షోరూమును దయచేసి చూడండి.



స్కోడా డీజిలుయింజను

5 నుండి 85 హార్సుపవరు వర్కు. కోల్డు స్టార్టింగు హార్ జెంటల్ మరియు వర్టికల్.



యేజంట్లు: కృష్ణా, గుంటూరు, తూర్పు, పశ్చిమ గోదావరి, విశాఖపట్టణం జిల్లాలకు

ది పద్మజా కమ్మర్షియల్ కార్పొరేషన

ప్రొప్రయిటరు: వల్లూరుపల్లి కేశవరావు చౌదరి

S. B. 42. కాశీశ్వరరావు మార్కెటు, విజయవాడ 1.


Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, Madras.